


## విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 08, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు





- మున్సిపల్ ఎన్నికల్లో నేతన్నల ఓట్లే కీలకం
- అన్ని పార్టీల చూపు కార్మిక వర్గాలపైనే
- అగ్ర నేతల పర్యటనలతో జోరందుకున్న ప్రచారం



2 లో..

# నేతన్నల ఓట్ల కోసం నేతల పాట్లు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** వస్త్ర ఉత్పత్తికి కేంద్రం...రెండో షోలా పూర్‌గా ఖ్యాతి చెందిన సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికుల ఓట్లపై అన్ని రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. అన్ని రాజకీయ పార్టీల నేతలు కార్మిక కుటుంబాల ఓట్లు రాబట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి. సిరిసిల్ల పట్టణంలో అధిక శాతం పవర్‌లూం కార్మికులు దాని అనుబంధ పరిశ్రమలు, బీడి కార్మికులు ఉన్నారు. ప్రధానంగా కార్మికులను ఆకర్షించడానికి పార్టీల అగ్రనేతలు, అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిదిలో 39 వార్డులుండగా ఇదే మున్సిపాలిటిలో గత మున్సిపల్ ఎన్నికలకు ముందు శివారు గ్రామాలను విలీనం చేశారు. నేత కార్మికుల ఉపాది లక్ష్యంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఓట్లను ఆకట్టుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నాయి. సిరిసిల్ల పట్టణంలో అత్యదికంగా పవర్‌లూంలు దాని అనుబంధ పరిశ్రమల్లో వేలాది కార్మికులు పని చేస్తున్నారు. వస్త్ర పరిశ్రమలో నేత కార్మికులు, బీడి పరిశ్రమలో మహిళలు పని చేస్తున్నారు. నేత కార్మికుల ఓట్లను దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు గత పది ఏళ్ల తమ ప్రభుత్వంలో చేసిన పనులను చెబుతూ ఓట్లను అడుగుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఇంకా ప్రచారం పూర్తి స్థాయిలో




## ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి

గడ్డం రవీందర్(పతంగి రవి)

- గెలిపించిన మరుక్షణమే వాగ్దానాలన్నిటిని అమలు చేస్తాను
- నిరుపేద కుటుంబంలో అమ్మాయి పెళ్లి కోసం 51,000 ఆర్థిక సహాయం అందిస్తా
- 52 డివిజన్లో ఎన్ని గణేష్ మండపాలు ఉన్న అన్ని మండపాలకు 3 ఫీట్ల నుండి 15 ఫీట్ల వరకు గణేష్ విగ్రహా లు పంపిణీ
- డివిజన్‌లో విద్యార్థుల చదువుకు ఆర్థిక సహకారం

2 లో..

సేవా దృక్పథంమాట కాదు - కార్యాచరణే లక్ష్యంగా అభివృద్ధి సంకల్పం



గోదావరిఖని, ప్రభాతవార్త : 52 డివిజన్‌లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సేవా దృక్పథంతో గడ్డం రవీందర్ అలియాస్ పతంగి రవి తన అభివృద్ధి ప్రణాళికలను ప్రజల ముందుంచుతున్నారు. సమాజంలోని నిరుపేద వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని పలు కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.


## అధికార పార్టీకే షాక్‌గా మారిన స్వతంత్రులు



2 లో..

- ఏకతాటిపైకి రాని వ్యతిరేక ఓటు
- రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో మారుతున్న రాజకీయ సమీకరణలు
- కాంగ్రెస్‌కు భారంగా మారిన రెబల్స్

గోదావరిఖని, ప్రభాతవార్త:
రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలు రోజురోజుకూ ఉత్కంఠను పెంచుతున్నాయి. ఒకప్పుడు రెండు ప్రధాన పార్టీల మధ్యే పోటీ ఉంటుందన్న అంచనాలు పూర్తిగా తలకిందులయ్యాయి. అధికార పార్టీకి ఎలాంటి ప్రతిఘటన ఉండదన్న ప్రచారానికి భిన్నంగా, ఈసారి స్వతంత్ర అభ్యర్థులు రాజకీయ చిత్రాన్ని మార్చేస్తున్నారు. స్థానిక సమస్యలనే ప్రధాన అస్త్రంగా చేసుకుని బరిలో దిగిన స్వతంత్రులు కీలక వార్డుల్లో అధికార పార్టీకి గట్టి సవాల్ విసురుతున్నారు. ప్రజల్లో నెలకొన్న

## తారుకు నోచుకోని రోడ్డు !

- సుద్దాలరామన్నపేట ప్రధాన రోడ్డు అధ్వానం
- దశాబ్దకాలాలుగా మట్టి రోడ్డే దిక్కురాక పోకలకు ఇక్కట్లు
- కలెక్టరెట్ సమీపంలోనే గ్రామాలు పట్టించుకోని అధికారులు, పాలకులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నిధులు, నియామకాలు, నీళ్ల వస్తే తమ బతుకులు మారుతాయని ఆశపడ్డారు.



2 లో..

# నేతన్నల ఓట్ల కోసం నేతల పాట్లు

### మొదటి పేజీ తరువాయి..

చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నేత కెటిఆర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లు మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి క్యాడర్‌లో జోష్ పెంచారు. అగ్రనేతల పర్యటనలతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరు పెరిగింది. సిరిసిల్ల మున్సిపాలిటీలో 39 వార్డులకు 170 మంది పోటీ పడుతుండగా వేములవాడలో 28 వార్డుల్లో 113 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. గత రెండు రోజులుగా కెటిఆర్ సిరిసిల్ల, వేములవాడలో వార్డుల వారిగా ప్రచారం చేయడంతో ప్రచారం ఊపందుకుంది. అలాగే బిజెపి అభ్యర్థుల తరపున కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. రెండు మున్సిపాలిటీల్లో అధిక స్థానాలు సాధించి చైర్‌పర్సన్ స్థానాలను దక్కించుకోవాలని పార్టీలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. సిరిసిల్ల మున్సిపల్‌పై ఎలాగైన తిరిగి గులాబి జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో కెటిఆర్ పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రం గ్రూపులుగా విడిపోవడంతో నాయకులు, కార్యకర్తల్లో నిరాశ కనిపిస్తోంది. బిజెపి గతంలోకంటే అధికంగా సీట్లు గెలవాలనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రచారం పరాకాష్టకు చేరుతున్న క్రమంలో ఎలాగైన గెలువాలనే లక్ష్యంతో రాజకీయ పార్టీల నేతలు తమ సత్తా నిరూపించుకోవడానికి సిద్దమవుతున్నారు. ఏదీ వదలకుండ అన్ని మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇంటింటికి బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు నాయకులు తిరుగుతూ దండాలు పెడుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఉదయం లేవగానే అభ్యర్థుల మైకుల హోరు, పాదయాత్రలు నిర్వహిస్తు ఓటర్లను కలుస్తు ముందుకు సాగుతున్నారు. వార్డుల పరిధిలోని మహిళలను, పురుషులకు కూలీ ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికలు ఈ నెల 11న జరుగనుండడంతో మరో నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో బరిలో ఉన్న అభ్యర్థులందరు చివరి రెండు రోజులకు సంబంధించి కార్యచరణ రూపొందించుకుం టున్నారు. ఎన్నికల ప్రచార వేడి మాత్రం రోజు రోజుకు పెరిగిపోతుంది.

# ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### మొదటి పేజీ తరువాయి..

నిరుపేద కుటుంబాల్లో అమ్మాయిల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఒక్కో వివాహానికి రూ.51,000 సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. విద్యలో మెరిట్ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని విద్యార్థులకు రూ.21,000 మేర ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు.అలాగే 52 డివిజన్ పరిధిలోని వృద్ధులకు నెలకు రూ.500 పెన్షన్ అందించే విధానాన్ని ప్రతిపాదించారు. భద్రతా చర్యల్లో భాగంగా డివిజన్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించాలనే ఆలోచన ఉందన్నారు. సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ గణేష్ మండపాలు, దుర్గామాత మండపాలకు విగ్రహాలను భక్తితో ఉచితంగా అందించే కార్యక్రమాలను ఐదేళ్ల పాటు కొనసాగించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, భద్రత, విద్య, సామాజిక బాధ్యతలను సమన్వయపరుస్తూ 52 డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించడమే తన లక్ష్యమని తెలిపారు.

# అధికార పార్టీకే షాక్‌గా మారిన స్వతంత్రులు

### మొదటి పేజీ తరువాయి..

అసంతృప్తిని తమవైపు మలచుకోవడంలో ప్రధాన వ్యతిరేక పార్టీలు పూర్తిగా విఫలమవు తున్నాయి. పరస్పర విభేదాలు, నాయకత్వ లోపం, సమన్వయ రాహిత్యం కారణంగా వ్యతిరేక ఓటు చీలిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఇదే పరిస్థితిని స్వతంత్రులు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి..అనే నినాదంతో ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రత్యేకించి రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థుల ప్రభావం ఊహించని స్థాయిలో పెరిగింది. గతంలో ప్రధాన పార్టీల మధ్యే పరిమితమైన పోరు ఈసారి మూడో శక్తి రంగప్రవేశంతో త్రిముఖంగా మారింది. స్థానికంగా పరిచయం ఉన్న నేతలు, ప్రజల మధ్య నిరంతరం తిరిగే కార్యకర్తలు స్వతంత్రులుగా పోటీ చేయడం వారికి బలంగా మారింది.ఇక కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. టిక్కెట్ల పంపిణీలో చోటుచేసుకున్న అసంతృప్తి బహిరంగంగా బయటపడింది. టిక్కెట్లు దక్కని పలువురు నేతలు రెబల్స్‌గా మారి స్వతంత్రులుగా బరిలోకి దిగారు. ఇది పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అంశంగా మారింది. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉండాల్సిన ఓటు చీలిపోవడంతో కాంగ్రెస్ వ్యూహాలు తారుమారయ్యాయి. రెబల్స్ ప్రచారంలో దూకుడు పెంచుతూ కాంగ్రెస్ అధికారిక అభ్యర్థులకే ఇబ్బందులు సృష్టిస్తున్నారు. పార్టీ గుర్తు కంటే వ్యక్తి ముఖ్యం...అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులు డిఫెన్స్‌లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.అధికార పార్టీ పరిస్థితి కూడా పూర్తిగా సౌకర్యవంతంగా లేదు. స్వతంత్రుల పెరుగుతున్న ప్రభావం అధికార పార్టీ శిబిరంలో ఆందోళనకు దారి తీస్తోంది. కీలక వార్డుల్లో స్వతంత్రులు విజయం సాధిస్తే కార్పొరేషన్ పాలనపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న లెక్కలు వేస్తున్నారు. ప్రచారంలో వేగం పెంచినప్పటికీ, ప్రజల్లోని వ్యతిరేకతను పూర్తిగా నియంత్రించలేకపోతున్నారనే చర్చ జరుగుతోంది.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఈసారి రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో సంప్రదాయ రాజకీయ లెక్కలు పనిచేయకపోవచ్చు. పార్టీ అనుకూల ఓటుతో పాటు, వ్యక్తిగత ఇమేజ్, స్థానిక సమస్యలపై పట్టున్న అభ్యర్థులే ఫలితాలను నిర్దేశించే అవకాశముంది. స్వతంత్రులు గణనీయంగా గెలిస్తే, అధికార పార్టీతో పాటు ప్రధాన వ్యతిరేక పార్టీలకూ ఇది హెచ్చరికగా మారనుంది. మొత్తానికి రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు రాజకీయంగా కొత్త దిశను సూచిస్తున్నాయి. స్వతంత్రుల బలం, వ్యతిరేక పార్టీల బలహీనత, అంతర్గత విభేదాలు కలిసివచ్చి ఈ ఎన్నికలను చరిత్రలో నిలిచే పోరుగా మార్చుతున్నాయి. ఫలితాలు వెలువడే వరకు రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# రోడ్డు నోచుకోని తారు..!

### మొదటి పేజీ తరువాయి..



నియామకాలు, నిధులు, నీళ్లు సంగతి అటు ఉంచితే రోడ్లు మాత్రం అధ్వాన్నంగా మారాయి. దశాబ్ద కాలాలు గడిచిన కొన్ని గ్రామాలకు తారు రోడ్డు నోచుకోక, కేవలం మట్టి రోడ్డుపైనే ప్రయాణాలు సాగిస్తూ ఇక్కట్లు పడుతున్నారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం సుద్దాలరామన్నపేట గ్రామాల ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. జిల్లా కేంద్రంతోపాటు కలెక్టరేట్ సైతం ఈ రెండు గ్రామాలకు సమీపంలో ఉంది. నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రెండు గ్రామాల కు మట్టిరోడే దిక్కు కాగా, పలుమార్లు పాలకులు, అధికారులకు రెండు గ్రామాల ప్రజలు విన్నవించుకున్నప్పటికీ తార్రోడు వేసిన పాపాన పోలేదు. సుద్దాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వేములవాడ నంది కమాన్ మీదుగా తిరిగి అగ్రహారం నుండి కలెక్టరేట్, కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రెండు గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణం జరిగితే కలెక్టరేట్ కు జిల్లా కేంద్రానికి దాదాపు 5 కిలోమీటర్ల దూర భారం తగ్గుతుంది. గతంలో ఈ రెండు గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ, కనగర్తి నుంచి ధర్మారం వరకు తారు రోడ్డు నిర్మాణం చేసేందుకు ఈ నిధులను అటు మళ్లించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ రోడ్డు కు తారు వేసేందుకు నిధులు మంజూరు చేసే మూసే లేకుండా పోయింది. ఈ గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణం అయితే జిల్లా కేంద్రం నుండి సుద్దాల మీదుగా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామం నుండి చందుర్తి రుద్రంగి మీదుగా కోరుట్లకు బస్సు సౌకర్యం కల్పించేందుకు అప్పట్లోనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రస్తుతం రోడ్డు అధ్వానంగా మారడం బస్సు సౌకర్యం సైతం ఈ రోడ్డు వెంట నోచుకోలేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకోని తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




# విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

విద్యార్థులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం వంటి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం రంగంపల్లిలో ప్రాథమిక ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదివింది అర్థం చేసుకునేలా బోధన ఉండాలని, ఒకటిన్నర నెలలో జరిగే తుది పరీక్షల నాటికి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షించాలని, టి.ఎల్.ఎమ్ పరికరాలను వినియోగించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్, ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూకల్ హై స్కూల్ విద్యార్థులకు అరుదైన అవకాశం

### ఇస్రో సందర్శనకు 50 మంది విద్యార్థుల ఎంపిక

### అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**చిట్యాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

మండలంలోని జూకల్ హై స్కూల్ కు చెందిన 50 మంది విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. ఇస్రోను సందర్శించేందుకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందనలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈనెల 26న విద్యార్థులు ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ)ను సందర్శనకు అనుమతి లభించింది. విద్యార్థులు ఇస్రోను సందర్శించి, రాకెట్లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం పొందడమే కాకుండా, ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం లభించడం గొప్ప అవకాశం గా భావిస్తున్నారు. ఈ అరుదైన అవకాశాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులను అభినందించారు. ఇస్రోను సందర్శించడం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణ, ఉపాధ్యాయ బృందాన్ని, అలాగే విద్యార్థిని-విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే జిల్లాలో మరి కొంతమంది విద్యార్థులకు ఇస్రోను సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విజయపాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ , జిల్లా సైన్స్ అధికారి శ్రీ బి. స్వామి , జి సి డి ఓ శైలజ , ప్లానింగ్ ఆఫీసర్ రాజగోపాల్ , ఉపాధ్యాయులు నాగవల్లి రూప, మారం స్వరూప పాల్గొన్నారు.

# ఓరుగల్లు కోట శిల్పాలు అద్భుతం కుటుంబ సభ్యుల తో కోట ను సందర్శించిన కమీషనర్

**వరంగల్ సిటి ఫిబ్రవరి7 ప్రభాతవార్త**

ఓరుగల్లు కోట లోని రాతి శిల్పా లు అద్భుతం అని సందర్శకులు కొనియాడారు. శని వారం వరం గల్ మున్సిపల్ కమీష నర్ చాహత్ బాజ్ పాయ్ తన కుటుంబ సభ్యులు,వివిధ దేశాల వారు పలువురు వేరువేరుగా కోటను సందర్శించారు.13 దేశాలకు చెందిన విదేశీయులు కోట లోని రాతి కట్టడాలు చూసి సందడి చేశారు.వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది విద్యార్థులు నిట్ ప్రొఫెసర్ హరికృష్ణ నేతృత్వంలో ఓరుగల్లు కోట చరిత్ర ను తెలుసుకున్నారు. అదేవిధంగా మై భారత్ డిపార్ట్మెంట్ సూపరిడెంట్ బానోత్ దేవీలాల్ నేతృత్వంలో కేరళ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా 37 మంది విద్యార్థులకు కోట లోని పర్యాటకశాఖ గైడ్ దేనబోయిన రవి యాదవ్ శిల్ప సౌందర్యాలను,వాటి చరిత్ర ను వివరించారు. స్వయంభు ఆలయంలోని శిల్పాలను చూసి విదేశీయులు స్వదేశీయులు మంత్రముగ్ధులయ్యారు.

# 5వ వార్డులో గుజ్జుల కుమార్ ప్రభంజనం

## ఎమ్మెల్యే విజ్జన్న అండతో తిరుగులేని విజయం దిశగా అడుగులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోరులో 5వ వార్డు రాజకీయం ఏకపక్షంగా మారుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుజ్జుల కుమార్ ప్రచార పర్వం వార్డులో పెను సంచలనాన్ని సృష్టిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే, ప్రజల మనిషి విజయరమణ రావు (విజ్జన్న) ఆశీస్సులు ఒకవైపు, వార్డు ప్రజల అచంచలమైన విశ్వాసం మరోవైపు తోడవడంతో కుమార్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేవలం మాటలతో కాకుండా, చేతలతో అభివృద్ధిని చూపించిన నాయకుడిగా గుజ్జుల కుమార్‌కు వార్డులో తిరుగులేని ఇమేజ్ ఉంది. సుమారు 3 కోట్ల 85 లక్షల రూపాయలతో వార్డులో సి.సి. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ఆయన పనితీరుకు నిదర్శనం. ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో వార్డు రూపురేఖలను మార్చగల సత్తా ఉన్న ఏకైక నాయకుడు కుమారేనని ఓటర్లు బలంగా నమ్ముతున్నారు. కుమార్ ప్రచారానికి వెళ్తుంటే వార్డులోని మహిళలు మంగళ హారతులతో, తిలకం దిద్ది స్వాగతం పలుకుతుండటం చూస్తుంటే ప్రత్యర్థులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. "మా సమస్యలు తెలిసిన వాడు.. మా కష్టాల్లో తోడుండే మా వార్డు బిడ్డ కుమారే మా నాయకుడు" అని వృద్ధులు, యువత ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో సీరియల్ నెంబర్ 1 లోని లిలి'చేతి గుర్తు'లిలిపై ఓటు వేసి, కుమార్‌ను చారిత్రాత్మక మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే అండ, ప్రజల మద్దతు వెరసి 5వ వార్డు కోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టమవుతోంది.

## అభివృద్ధి వేటలో.. 'సింహం' అడుగు

**-18వ వార్డు భవిత మార్చేందుకు కొలిపాక సంపత్ గర్జన..**

**-భర్త విజయం కోసం సుమలత పాదయాత్ర**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**





పెద్దపల్లి 18వ వార్డులో పదేళ్ల నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ మార్పు కోసం ఒక గొంతుక వినిపిస్తోంది. ఏఐఎఫ్‌బి అభ్యర్థిగా సింహం గుర్తును చేతబూని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కొలిపాక సంపత్ ఎన్నికల సమరంలో దూసుకుపోతున్నారు. సామాన్యుడికి అందుబాటులో లేని నాయకుల కాలం చెల్లిందని, గల్లీ సమస్య తెలిసిన తనలాంటి సామాన్యుడికే ఓటు వేయాలని ఆయన చేస్తున్న విన్నపం ఓటర్లను ఆలోచింపజేస్తోంది. ఇప్పుడు వార్డు అంతటా 'మన ఓటు సింహం గుర్తుకే' అనే నినాదం మార్మోగుతోంది. శనివారం వార్డులో నిర్వహించిన ప్రచారం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంపత్ ధర్మపత్ని కొలిపాక సుమలత ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. తన భర్తకు కేటాయించిన సింహం గుర్తును మహిళలకు చూపిస్తూ, వార్డులో మార్పు రావాలంటే ధైర్యంగా అడుగు వేయాలని కోరారు. మహిళలు సుమలతకు ఘనస్వాగతం పలకడమే కాకుండా, తమ మద్దతు ఖచ్చితంగా సింహం గుర్తుకేనని స్పష్టం చేశారు. ఒక సామాన్య మహిళగా వార్డులోని కష్టసుఖాలను సుమలత పంచుకున్న తీరు అందరినీ ఆకట్టుకుంది. వార్డులో ప్రక్షాళన చేయాల్సిన డ్రైనేజీ వ్యవస్థ, ఇంటింటికీ చేరాల్సిన స్వచ్ఛమైన మంచినీరు, వీధి వీధినా వెలగాల్సిన దీపాలే సంపత్ ప్రధాన ఎజెండా. సింహం గుర్తుతో బరిలో ఉన్న ఆయన, అవినీతి రాజకీయాలను అడ్డుకుని వార్డును జిల్లాలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడతానని హామీ ఇస్తున్నారు. ప్రజా సేవనే దైవంగా భావించి, యువతకు ఉపాధి మార్గాలు చూపే అభ్యర్థిగా సంపత్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు 18వ వార్డు ప్రజలు ఏకమయ్యారు. ఈ ఎన్నికలు వార్డు ఆత్మగౌరవానికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటంగా భావిస్తున్న స్థానికులు, సంపత్ రాకతో కొత్త శకం ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## సింహం గుర్తుతో జనంలోకి అభివృద్ధి వీరుడు కొలిపాక శ్రీనివాస్

**తండ్రి నరసయ్య వెన్నంటి నిలువగా సాగిన శనివారం ప్రచారం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి మున్సిపాలిటీలో 15వ వార్డుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ గుర్తింపు వెనుక కొలిపాక శ్రీనివాస్ అనే ఒక నిశ్శబ్ద విప్లవకారుడి కృషి దాగి ఉంది. రాజకీయం అంటే కేవలం ఓట్లు సేకరించడం కాదు, ప్రజల జీవన ప్రమాణాలను మార్చడమని నమ్మిన శ్రీనివాస్, గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో వార్డును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టనష్టాల్లో పాలుపంచుకోవడం ఆయనకే చెల్లింది. డ్రైనేజీల ప్రక్షాళన, సిసి రోడ్ల నిర్మాణం వంటి పనులతో వార్డు ముఖచిత్రాన్ని మార్చిన శ్రీనివాస్, ఇప్పుడు ఖిసింహంఖి గుర్తుతో మరోసారి తన ప్రగతి యాత్రను కొనసాగించేందుకు సిద్ధమయ్యారు. శనివారం వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఒక ఉద్వేగభరిత వాతావరణంలో సాగింది. తన తండ్రి, పెద్దలు కొలిపాక నరసయ్యతో కలిసి శ్రీనివాస్ వార్డులోని ప్రతి గల్లీని చుట్టేశారు. అనుభవజ్ఞుడైన తండ్రి ఆశీస్సులు తీసుకుంటూ, సామాన్య ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన ఈ ప్రచారం ఓటర్లలో కొత్త ఆశలను నింపింది. శ్రీనివాస్ సేవానిరతిని, ఆయన చేసిన అభివృద్ధిని నరసయ్య ప్రజలకు వివరిస్తుంటే, వార్డు మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. కేవలం భౌతికమైన అభివృద్ధే కాకుండా, ఆధ్యాత్మికంగా కూడా వార్డులో ఐక్యతను నింపేందుకు తన సొంత ఖర్చుతో పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించి, శ్రీనివాస్ తనలోని సేవా దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అనుభవం ఒకవైపు, యువతకు ఉండే అంకితభావం మరోవైపు ఉన్న కొలిపాక శ్రీనివాస్ నాయకత్వం 15వ వార్డుకు రక్షణ కవచం లాంటిదని స్థానికులు భావిస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న కొన్ని అభివృద్ధి లక్ష్యాలను పూర్తి చేయడమే కాకుండా, వార్డును జిల్లాలోనే టాప్ 1లో నిలబెట్టాలన్న ఆయన పట్టుదల ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడి గడపకు చేర్చడంలో ఆయన చూపించే చొరవ అమోఘం. ఈ నేపథ్యంలో, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచే శ్రీనివాస్‌ను ఖిసింహంఖి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని 15వ వార్డు ఓటర్లు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. శ్రీనివాస్ గెలుపుతో వార్డులో మరోసారి సువర్ణ యుగం ప్రారంభం కాబోతుందనే ధీమా ప్రతి ఒక్కరిలోనూ కనిపిస్తోంది.

## ప్రజా మద్దతే లక్ష్యంగా సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి అడుగులు

**-వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా**

**- 23 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెలమల సౌజన్య నిఖిల్ రెడ్డి**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణ మున్సిపల్ 23వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం వార్డులోని ప్రతి గల్లీని చుడుతూ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఓటర్ల ఆశీర్వాదం కోరుతున్నారుప్రచారంలో భాగంగా అభ్యర్థి సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, మంచినీటి,వీధి దీపాలు , రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. దీనికి తోడుగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మద్దతు ఉండటంతో వార్డులో అన్ని వర్గాలను కలుపుకొని వార్డు ను అభివృద్ధి లో ప్రథమ స్థానంలో నిలుపుతాను అన్నారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేస్తానని పేర్కొన్నారు. వార్డులోని అన్ని సమస్యలను పరిష్కరించి ఎలాంటి సమస్యలు లేని వార్డుగా ప్రథమ స్థానంలో నిలుపు తానని పేర్కొన్నారు వార్డు లోని ప్రజలు సౌజన్య రెడ్డికి మద్దతు పలుకుతూ తన గెలుపునకు అందరి సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొంటున్నారు.








## భార్యను దారుణంగా గొడ్డలితో నరికి చంపిన భర్త

**-నిందితుడిని అరెస్టు చేసిన రూరల్ పోలీసులు**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో కుటుంబ కలహాలు, మద్యం వ్యసనం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. అను మానం, పగతో రగిలిపోయిన ఓ భర్త కట్టుకున్న భార్యను గొడ్డలితో నరికి అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన గ్రామంలో సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆదరవేని మల్లయ్య 50,సత్తవ్వ దంపతులకు 25 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మల్లయ్య విపరీతంగా మద్యం తాగి వచ్చి ప్రతిరోజూ భార్యను కొట్టేవాడు. దీంతో విసిగిపోయిన సత్తవ్వ,గతంలోనే పుట్టింటికి వెళ్లిపోయింది. పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిపి తిరిగి పంపించినా మల్లయ్య ప్రవర్తనలో మార్పు రాలేదు. గతంలో ఇతనిపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. తండ్రి ప్రవర్తన నచ్చక పిల్లలు కూడా అతనితో మాట్లాడటం మానేశారు. గత మూడేళ్లుగా భార్య తనను దూరం పెడుతోందన్న కోపంతో మల్లయ్య ఆమెపై పగ పెంచుకున్నాడు. నాలుగు రోజుల క్రితం కూతురు హైదరాబాద్ వెళ్లడం,కొడుకు కూడా అక్కడే ఉండటంతో ఇంట్లో భార్య ఒంటరిగా ఉన్న సమయం చూసి మల్లయ్య పథకం ప్రకారం శనివారం అర్ధరాత్రి సమయంలో గాఢ నిద్రలో ఉన్న సత్తవ్వ పై,ఇంట్లో ఉన్న గొడ్డలితో ఆమె నుదుటిపై బలంగా నరికాడు. సత్తవ్వ స్పృహ కోల్పోగా,కసితీరక కూరగాయలు కోసే చాకుతో గొంతు కోశాడు. అనంతరం మళ్లీ గొడ్డలితో విచక్షణారహితంగా నరికి ఆమె మరణించిందని నిర్ధారించుకున్నాక అక్కడి నుండి పరారయ్యాడు ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. లక్ష్మీపూర్ గ్రామ శివారులో తలదాచుకున్న నిందితుడు ఆదరవేని మల్లయ్యను శనివారం అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతిన

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద 5055 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి చనిపోయి వున్నాడు. ఇట్టి వ్యక్తి గత 3 రోజుల నుండి మర్రిపల్లి బస్టాండ్ వద్ద వుంటూ చెత్త కాగితాలు ఎరుకుంటూ, మేడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం సరిగా లేకుండా ఉంటున్నాడు ఈ రోజు ఉదయం 11:30 గంటల సమయం లో బస్టాండ్ ముందు మూర్ఛ వచ్చి పడి వెంటనే చనిపోయాడు అని స్థానికులు తెలిపారు. వేములవాడ రూరల్ పోలీస్ వారికి సమాచారం 8712656417లో అందించగలరు.

## బైక్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్...

**- వాహనదారునికి తీవ్రగాయాలు**

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలోని వాగు బ్రిడ్జి సమీపములో మల్లా రెడ్డిపల్లి గ్రామం నుండి సాండ్ రీచ్ నుండి టిఎస్ 02 ఈఎక్స్ 8972 నెంబర్ గల ట్రాక్టర్ వీణవంక నుండి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో, వాహన దారునికి తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో శనివారం రోజున ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. పనుల అమలు తీరుతో పాటు కూలీల హాజరు, పనుల నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పనులకు హాజరై ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి జరుగడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి భద్రత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి కలెక్టరేట్‌లో కన్నుల పండుగగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం గరుడాధివాసం, ధ్వజారోహణంతో ప్రారంభమైన వేడుకలు, పల్లకి సేవ మరియు ఎదురుకోలు కార్యక్రమాలతో భక్తులకు కనువిందు చేశాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ ఈ ఉత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మొత్తం 21 జంటలు కళ్యాణ క్రతువులో పాల్గొనడం విశేషం. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సంగీత కచేరీ ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ చైర్మన్ బొంకూరి శంకర్, కోశాధికారి శ్రీకాంత్, సలహాదారు ప్రభాకర్, సభ్యులు సందీప్ రెడ్డి, సందీప్ రావు, మహేందర్ రెడ్డి, రాజనరేందర్, శ్రీధర్, శ్రీనివాస్, పురుషోత్తం, జగన్, అఖిల్, శ్రీనివాస్, నిఖిల్, రాజప్రసాద్, సురేష్, అనిత, శిల్పా, సౌమ్య, సరిత, రాజకుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా ఇంజనీరింగ్ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో సత్తా చాటారు. హైదరాబాద్‌కు చెందిన 'సిఐఎస్ టెక్నాలజీస్' కంపెనీ నిర్వహించిన ఎంపికల్లో సిఎసఇ, ఐటి, ఏఐఎంఎల్, డేటా సైన్స్ విభాగాలకు చెందిన 11 మంది చివరి సంవత్సరం విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ ఎడవల్లి నవత మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత వారం జరిగిన ప్లేస్‌మెంట్స్‌లో ఈసీఈ, ఈఈఈ విభాగాల నుండి 31 మంది ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఈ నెలలో గూగుల్ వంటి దిగ్గజ కంపెనీలు రానున్నాయని, వీటికి ప్రస్తుత విద్యార్థులతో పాటు పాత విద్యార్థులు కూడా హాజరుకావచ్చని సూచించారు. గత 27 ఏళ్లుగా ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశపెడుతూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని, ముఖ్యంగా బైపీసీ విద్యార్థుల కోసం బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్, బయో మెడికల్ ఇంజనీరింగ్ కోర్సులు నడుపుతున్న ఏకైక కళాశాల తమదేనని వారు గర్వంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొని విజేతలను అభినందించారు.

## చీకటి బతుకుల్లో వెలుగులు నింపుతున్న లయన్స్ క్లబ్

**చల్మెడ ఆనందరావు ఆసుపత్రి ఘన సన్మానం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




కంటి చూపు కోల్పోయి అంధకారంలో మగ్గుతున్న వేలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే పరమావధిగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంస్థ అద్భుత సేవలు అందిస్తోంది. సమాజం పట్ల బాధ్యతగా సంస్థ చేస్తున్న ఈ నిరుపమాన కృషని గుర్తించిన చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల, ఆసుపత్రి యాజమాన్యం శనివారం నాడు క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి ప్రతి నెలా సుమారు 240 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక 'ఫాకో' పద్ధతిలో కోత, కుట్లు లేని చికిత్స అందించడం వల్ల రోగులు కేవలం పది రోజుల్లోనే కోలుకుంటున్నారని వివరించారు. ఆపరేషన్లతో పాటు మారుమూల ప్రాంతాల రోగులకు ఉచిత రవాణా, భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని, రోగుల కళ్లలో చూసే ఆనందమే తమకు అసలైన పురస్కారమని ఆయన పేర్కొన్నారు. కేవలం కంటి సమస్యలే కాకుండా ఇతర అనారోగ్యంతో బాధపడే నిరుపేదలకు కూడా ఉచిత శస్త్ర చికిత్సలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని కొనియాడుతూ చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఆసిమ్ అలీ, సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ ప్రసంగించారు. లయన్స్ క్లబ్ చేస్తున్న ఈ కృషి అందరికీ ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో నేత్రవైద్య విభాగాధిపతి డాక్టర్ రఘు, వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సింధు సులేఖ, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ శ్రావణ్ తదితరులు పాల్గొని క్లబ్ ప్రతినిధులను అభినందించారు.

## 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**కాంట్రాక్టు కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి**

**సీఐటీయు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వద్ద సీఐటీయు నాయకులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి సమ్మె ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికులకు మేలు చేసే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చారని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, వాటిని పూర్తిగా రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన హక్కులు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రభుత్వాసుపత్రి కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, మల్లక్క, బొజ్జ శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ఎం. రవి, వనిత, నగేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.






## మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకున్న మోడీ ప్రభుత్వం అమృత పథకం

కోరుట్ల, ప్రభాతవార్త :



మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకున్న మోడీ ప్రభుత్వం అమృత పథకం అని ప్రభారీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని ఇస్తా రెస్టారెంట్ లో జరిగిన విలేకరుల సమావేశం లో జగిత్యాల జిల్లా ప్రభారీ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ టీఆరెస్, బిఆరెస్ గా రూపాంతరం చెందిందని, బంగారు తెలంగాణ చేస్తా కాపలా కుక్కలా, ధనిక రాష్ట్రం అని చెప్పి అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ గా దక్కిందన్నారు. మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకున్న మోడీ ప్రభుత్వం అమృత పథకం క్రింద కోరుట్ల మున్సిపల్ కి రూ.18 కోట్ల 60 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ ప్రభారీ ఆలపాటి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల ప్రముఖ వైద్యులు అనూప్ రావు లు పాల్గొన్నారు.

## శ్రీ సాయిరామ ఆదాయం రూ. 4 లక్షలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ లెక్కింపులో ఆలయానికి రూ. 4 లక్షల 1వేయి 505 ఆదాయంగా సమకూరింది. కంసాలి లేనందున మిశ్రమ వెండి మిశ్రమ బంగారం తిరిగి హుండీ లోనే వేయనైనది. ఈ హుండి లెక్కింపులో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పర్యవేక్షణ అధికారి రాజమొగిలి, కార్యనిర్వాహణాధికారి కాంతా రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, సేవా భక్తులు, దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన శ్రీపతి శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన శ్రీపతి శ్రీనివాస్ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శ్రీరాముల శేఖర్ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా తండ్రి జ్ఞాపకార్థం చనిపోయిన కుటుంబాలకు అందించే సహాయంలో భాగంగా శనివారం రెండు కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. అవసరమైన సమయంలో ముందుకు రావడమే నిజమైన మనిషి గొప్పతనమని శ్రీపతి శ్రీనివాస్ మరోసారి నిరూపించారని అన్నారు.

# వార్డు అభివృద్ధి ప్రథమ లక్ష్యం

**-వార్డు ప్రజల సంక్షేమని కృషి**

**-26 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి మాధవిలత డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్**





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వార్డులో విస్తృజగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి మాధవిలత డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ శనివారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటా తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా మొబైల్ నంబర్ కేటాయించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్క రీ నీ గుర్తించి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు వారికి అందజేయడంతో పాటు వైద్య పరంగా షుగరు బిపి పరీక్షలతో పాటు వైద్య సహాయం అందజేస్తానని పేర్కొన్నారుఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో వార్డులో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ , విద్యుత్ దీపాలు మెరుగుదల గు వంటి అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. రోడ్లు అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు అయి పనుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరంవార్డులోని సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తాత, నానమ్మలను గెంటేసిన మనుమడు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన రాయి భీమయ్య (85),రాయి గంగరాజు( 80)అనే వృద్ధ తాత, నానమ్మ లను మనుమడు శివ కుమార్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ విషయంలో ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవి కాంత్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ రక్షణ చట్టం కింద మనుమడు సాయికుమార్, కోడలు జల పై కేసు నమోదు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విలేకరుల కు నానమ్మ గంగరాజు తమ గోడు ను వినిపించారు. మా స్వార్జిత భూములు సైతం మరణించిన మా కొడుకుకు పట్టా చేయగా కోడలు తన పేరిట పట్టా చేయించు కున్నదని, మాకు తిండి, వైద్య ఖర్చులు పెట్టమంటే అనారోగ్యం తో ఉన్న నాభర్త కొట్టగా రొండి విరిగి నడవలేని స్థితిలో ఉండగా మమ్మల్ని మా స్వంత ఇంట్లోంచి గెంటి వేయగా మా చిన్న కూతురు రాధ వద్ద జీవనం గడుపుతున్నామని, మమ్మల్ని హింసలకు గురి చేసి వెళ్లగొట్టిన మా మనుమడు శివ కుమార్, కోడలు జల పై చర్యలు తీసుకుంటూ, మా స్వంత ఇంటిలో మేము ఉండేందుకు, మాకు పోషణ, వైద్యఖర్చులు మా మనుమడు, కోడలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలిని, ఆర్డీవోకు, ఎస్పీకి ఫిర్యాదు చేశామని ఆ వృద్ధ తాత, నానమ్మలు తెలిపారు. ఆ వృద్దుల వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు రిటైర్డ్ తహసీల్దార్ పి. సి. హన్మంత్ రెడ్డి, నాయిని సంజీవ రావు, వెల్ముల ప్రకాష్ రావు, సత్యనారాయణ తధితరులున్నారు.

## ప్రధాన రహదారి సమస్యకు పరిష్కారం

**-చెట్లు తొలగించి, రాకపోకలకు సౌకర్యం కల్పించిన సర్పంచులు**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సూరంపేట, గంగారం తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న చెట్ల సమస్యకు ఈరోజు పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల కోరిక మేరకు రెండు గ్రామ పంచాయతీల సర్పంచులు గుగులోత్ వినోద్ నాయక్, అక్కినపల్లి గంగవ్వ ముందడుగు వేసి రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్యపై గ్రామ ప్రజలతో చర్చించి, విద్యుత్ శాఖ సూరంపేట లైన్మెన్ వెంకటేశ్వర్లు, గ్రామ హెల్పర్ సుమన్ సహకారంతో రహదారిని సురక్షితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో సూరంపేట ఉప సర్పంచ్ మామిడాల తిరుమల్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, లాల్ సింగ్, తిరుపతి, మల్లేష్, రాజ్య తేజావత్ రాజు, రాజేశం, భూక్యరాజు, టి. రాజయ్య, రమేష్, జితేందర్, కె. కిషన్ తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించిన గుడాటి హరీష్, గుడాటి మల్లేశంలకు గ్రామ సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి సౌకర్యం మెరుగుపడడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి...అందుబాటులో ఉండి అందరికీ సేవ చేస్తా

**వార్డును అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలుపుతా**

**9వ వార్డు బీజేపీ అభ్యర్థి బొందుకూరి అనంతలక్ష్మి శ్రీనివాస్**



**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న బొందుకూరి అనంతలక్ష్మి శ్రీనివాస్ తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మురం చేశారు. శనివారం వార్డులోని పలు వీధుల్లో పర్యటిస్తూ, ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వార్డులో ఏ చిన్న సమస్య తలెత్తినా కేవలం ఒక్క ఫోన్ కాల్‌తో అందుబాటులోకి వచ్చి పరిష్కరిస్తాం అని వారు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 9వ వార్డు అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, యువతకు రాజకీయాల్లో అవకాశమిచ్చి అభివృద్ధి వైపు నడిపించాలని వారు పిలుపునిచ్చారు. వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్య మంచినీటి సమస్య, విద్యుత్ దీపాల సమస్య ఎంతగానో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతే కాకుండా వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, పింఛన్లు తదితర వాటిని ప్రతి ఒక్కరికి అందజేస్తానని హామీ ఇచ్చారుఅవినీతిని కాదు నిజాయితీని గెలిపిద్దాం అనే నినాదంతో ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు వారు తెలిపారు. ప్రచారంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అనంతలక్ష్మిశ్రీనివాస్ బృందానికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు, యువత మహిళలు వృద్ధులు అనేక మంది పాల్గొన్నారు.






## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వైజ్ఞానిక సదస్సు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



ప్రకృతి వైజ్ఞానిక యాత్ర లో భాగంగా పర్యావరణ పరిరక్షణ, రాజ్యాంగ , అవయవ దాన అవగాహన కార్యక్రమాన్ని జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ నేత్ర అవయవ శరీర దాన ప్రోత్సాహకుల సంఘం అధ్యక్షుడు గంజి ఈశ్వరరావు మాట్లాడుతూ అవయవ దానాల ప్రాముఖ్యతల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారూ. కాళోజి పుష్కార గ్రహీత, ప్రముఖ ప్రకృతి కవి, గేయరచయిత జయరాజు మాట్లాడుతూ ప్రకృతితో మమేకమై జీవించాలని, ఈ ప్రకృతిని పరిరక్షిస్తూ స్వచ్ఛమైన ప్రకృతిని ముందు తరాల వారికి అందించాలని అన్నారు. రాజ్యాంగ అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని వివరించారు. జన విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకుడు, ప్రముఖ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ కాలంలో జీవిస్తూ ఉన్న ఇంకా మూఢనమ్మకాలు పూర్తిగా తొలగిపోలేదని అన్నారు. వాటిపై సైన్స్ దృష్ట్యా అవగాహన కలిగి ఉండాలని, కొన్నింటిని ప్రయోగాత్మకంగా ప్రదర్శించి చూపారు. నమ్మకానికి, మూఢనమ్మకానికి తేడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డా. వరప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సుజాత, డా. శ్రీలత, డా. సంగీత రాణి, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ జి. నీరజడా. వాసవి, రాంచందర్ మల్లికార్జున్, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ ఫారెస్టులో ఫోక్ సాంగ్ షూటింగ్ సందడి

**సారంగాపూర్ ..ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం ఫారెస్ట్ లో శనివారం బొమ్మ రిల్లు ఫోక్స్ యూ ట్యూబ్ ఛానల్ వేణు, గంగాధర్ పర్యవేక్షణలో కడదాకా తోడుంటనే పాట చిత్రీకరణ డైరెక్టర్ రాజ్ నరేందర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న పాటకు హరిష్ పటేల్ కెమెరా, సోని వైష్ణవి, ఈశ్వర్ సాయి ప్రధాన తారగణంతో చిత్రీకరణ సాగింది. ఈ పాటను చూడడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, హేమారెడ్డి, శ్రీకాంత్, హరి ప్రసాద్, మానాల నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నియోజకవర్గ స్థాయి సిఎం కప్ పోటీలు

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**



జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియం లో జగిత్యాల నియోజకవర్గ స్థాయి పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం బాల బాలికల అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, చెస్, బాడ్మింటన్, యోగా సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ. కార్యక్రమ లో టోర్నమెంట్ ఇంచార్జ్ జగిత్యాల ఎంఇఓ చంద్రకళ ,పిడిలు శ్రీనివాస్, క్రిష్ణ ప్రసాద్, కోటేశ్వర్ రావు, అజయ్, మల్లేశ్వరి, జమున, వెంకట లక్ష్మీ, వేణు, హారిక, లక్ష్మణ్ సుజాత, గంగాధర్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధిని ఆకాంక్షించండి

భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్







**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధిని ఆకాంక్షించండి అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పలు కార్నర్ మీటింగ్గలో పాల్గొని మాట్లాడుతూ... మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత రేషన్ కార్డు లేని అర్హులందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతోందని మెట్పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని త్రాగునీరు విద్యుత్ డ్రైనేజీ సిసి రోడ్ల వంటి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాకుండా అర్హులను గుర్తించి రేషన్ కార్డులు ఇందిర ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. కమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మెట్ పల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అధిక నిధులు మంజూరు చేస్తామన్నార అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో అభివృద్ధి జరిగిందంటే కేవలం అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మెట్పల్లి పట్టణానికి 520 ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాలు అందజేయడం జరిగింది దాన్ని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే ఎన్నికలు ముగిసాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు నూతన రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,.జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్యా . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జట్టిలింగం, మైనారిటీ నాయకులు ఎండి సోహెల్, ఎండి తలహా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా వార్డుల ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ రాజ గౌడ్.



**మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:** ఈనెల 11న జరిగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సమర్తవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల)బి.రాజ గౌడ్ అన్నారు.మెట్ పెల్లి మున్సిపల్ పరిధిలో బ్యాలెట్ పేపర్ వెరిఫికేషన్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్ శనివారం పర్యవేక్షించారు.ఈసందర్భంగా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధ నలకు అనుగుణంగా సాగాలని అధికారులకు సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, సంఖ్య,నాణ్యతను జాగ్రత్తగా పరిశీలించారు. ఎటువంటి లోపాలు లేకుండా ముందస్తు తనిఖీలు నిర్వ హించాలని, ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అలాగే ప్రతి దశలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్నికల అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్,డీ ఈ నాగేశ్వరరావు,టిపివో రాజేంద్ర ప్రసాద్,సంబంధిత అధికారులు,ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జిని కలిసిన మండల వైద్యాధికారులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు ని మండల వైద్యాధికారులు డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, డాక్టర్ వొంటెల వాణి రెడ్డి లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఇటీవల సమర్పించిన పరిశోధనా థీసిస్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్ట్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ హైకోర్టు లు తమ తీర్పుల్లో ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించడం అత్యంత గర్వకారణమని వైద్యాధికారులు పేర్కొన్నారు. ఈసందర్భంగా జడ్జి ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మెడికోలీగల్ కేసులు,వాటి స్వభావం, నిర్వహణ విధానం చట్టపరమైన అంశాలపై జడ్జి నాగేశ్వరరావు వైద్యాధికారులకు విలువైన అవగాహనను అందించారు. ఈ సమావేశం ద్వారా వైద్య, న్యాయ రంగాల మధ్య పరస్పర సమన్వయం మరింత బలపడుతుందని వైద్యాధికారులు అభిప్రాయపడ్డారు.



# మెట్‌పల్లి వార్త

## గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధికి పార్టీల కాతీతంగా అందరిని కలుపుకుని అహర్నిశలు కృషి చేస్తానని జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ అన్నారు.మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో ఐకేపీ భవన నిర్మాణాలకు శనివారం సర్పంచ్ సాయగౌడ్ భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.కాగా మూడు మహిళా సంఘ భవనాలకు రూ.30 లక్షలతో మంజూరు అయినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, వార్డ్ మెంబర్స్ నిమ్మల సాయమ్మ,చేపూరి అంజమ్మ,కోరం బావాయి, కొత్తూరి రాజేశ్వర్,ఐకేపీ సీసీ సూరయ్య,వివోఏ లు పుష్ప,సంధ్య,రేఖ, మహిళా సంఘం అధ్యక్షులు,సభ్యులు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన పోషకాహారం అందించడం జరుగుతుందని, పిల్లలను చేర్పించి,సద్వినియోగం చేసుకోవాలని ఆత్మనగర్ సర్పంచ్ చిలివేరి విజయ విజయ్ గౌడ్ అన్నారు. మండలంలోని ఆత్మనగర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సర్పంచ్ విజయ శనివారం అక్షరాబ్యాసం కార్యక్రమం ప్రారంభించారు.ఈకార్యక్రమలో ఉప సర్పంచ్ సంపంగి యమున మైసరెడ్డి, ఆరోగ్య ఉప కేంద్రం సిహెచ్ఓ కృష్ణవేణి,హెల్త్ సూపర్ వైజర్ నాగమణి, ఏఎన్ఎం వసంత,అంగన్వాడీ టీచర్లు నాగమణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికలలో మొత్తం 20 కౌన్సిల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నంబర్ 18004257109 లో ఫిర్యాదు చేయవచ్చుని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

'సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షలోమండల విద్యార్థిని ప్రథమం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రహీంఖాన్ పేట పాఠశాలలో పదవితరగతి చదువుతున్న నారెడ్డి మహిత రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రన్సిపాల్ గంగాధర్ శుక్రవారం తెలిపారు. మార్గదర్శకం వహించిన ఉపాధ్యాయులు ఎల్ రాజు, జి రాజులను సాంఘిక శాస్త్ర ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి రవి మరియు ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లకు అభినందనలు తెలిపారు.

## మహాశివరాత్రి జాతరకు గ్రామపంచాయతీ ఏర్పాట్లు..

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



మహాశివరాత్రి జాతర సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శివాలయం ఆలయ పరిసరాలను సర్పంచ్ మోర లక్షీ ్మరాజం, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డు మెంబర్లు పరిశీలించారు. ఈనెల 14 నుంచి 16 వరకు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు జరగనున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించడం, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు, వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం సమాయత్తం అవుతోంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్షి ్మ రాజం, ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సమీర్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పెద్దమ్మ ఆలయ ఆవరణలో సిసి కెమెరాల బిగింపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపట్లలోగల ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ దేవాలయ ఆవరణలోశనివారం సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. మండలములోని ఆలయాలలోజరిగిన వరుస చోరీలను దృష్టిలో పెట్టుకొని కెమెరాలు బిగించామని ముదిరాజ్ సోదరులు తెలిపారు. సీసీ కెమెరాలు గ్రామ పోలీసు అధికారి రమణారెడ్డి నేతృత్వంలోఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు కర్ల లక్ష ్మణ్, బోయిన రంజిత్, లింగు చంద్రమోళి, సందెవేని సురేష్, సందెవేని రాజశేఖర్, కర్ల తిరుపతి, జంగిటి రమేష్, కర్ల లక్ష ్మణ్, కర్ల కనకయ్య, జంగిటి రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి భూమి పూజ.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈజీఎస్ నిధుల ద్వారా మహిళ సమైక్య భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా భవన నిర్మాణానికి సర్పంచ్ మోర లక్షీ ్మరాజం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి, ఐక్యతకు ఈ భవనం తోడ్పడుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు లింగాల భూపతి, ఆసాని సత్యనారాయణ రెడ్డి, ఏపిఎం చంద్రయ్య, ఈసీ రాజనర్సు, సీసీలు తిరుపతి, పరశురాములు, వార్డ్ మెంబర్లు, మహిళ సమైక్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామంలోని సరస్వతీ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు రకరకాల ఆహార పదార్థాలను తీసుకువచ్చారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా ఆహారపు అలవాట్ల పై విద్యార్థులకు అవగాహన కలుగుతుంది. పిల్లలు రకరకాల ఆహార పదార్థాలను వారి కుటుంబ సభ్యులతో కలిసి తయారు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ సమక్షములో బి ఆర్ ఎస్ లో చేరిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామ ఉపసర్పంచ్ కర్ల వంశీ బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రములోజరిగిన కార్యక్రమంలోపాల్గొన్న కే టి ఆర్ సమక్షములో వంశీతో పాటు వార్డు సభ్యులు నాగరాజు, ఎరవెల్లి వెన్నెల ఆంజనేయులుతో, యూత్ సభ్యులు అనిల్, సంపత్, రాకేష్, రోహిత్, ప్రకాష్ లు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట అగయ్య, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నరసింహారెడ్డి, కేతిరెడ్డి అనసూయ వెంకట నరసింహారెడ్డి, భాస్కర్, నూతన్, మల్లేశం, అశోక్, రామకృష్ణ ఉన్నారు.

## రెండు లక్షల నగదు సీజ్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అగ్రహారం ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ లో వాహన తనిఖీలలో టి ఎస్ 21 5555 నంబర్ కారు లో పోలీస్ బృందం తనిఖీ చేయగా 2 లక్షలు నగదు సీజ్ చేశారు. జగిత్యాల జిల్లా శ్రీనాథ్ కారులో లెక్కలలో లేని అనుమానాస్పదమైన నగదు రెండు లక్ష రూపాయలు సీజ్ చేశారు . సిరిసిల్లకు వెళుతున్నట్లు తెలిపారు. నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు, చట్టపరమైన విధానాల ప్రకారం, ఎస్ ఎస్ టి బృంద ఇన్చార్జ్ మీర్జా అఫజల్ హహ్మెద్ బేగ్ ఎం పి ఓ పంచనామా చేసి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు .నగదు ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ , దర్యాప్తు కొనసాగుతోంది అని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు . సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు . 8వ తేదీ ఆదివారం ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో నోడల్ అధికారి లక్షీ ్మరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పూడిక తీత పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామ శివారులో దీ6 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం కాగా స్థానిక సర్పంచ్ మల్లేశం శనివారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధి హామీ కూలీలతో నేరుగా సర్పంచ్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధే లక్ష ్యంగా ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ కోదని మహేష్, క్షేత్ర సహాయకులు మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ బాబు, శేఖర్, సాయి గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




# మంథని మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరేయాలి

- ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపాలిటీ పైన కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అదేవిధంగా ప్రజలు అభివృద్ధి సంక్షేమం చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు కోరారు. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని కూచ్ రాజ్ పల్లి, శ్రీరాంనగర్, అంబేద్కర్ నగర్, గౌడ్స్ వీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంథని మున్సిపాలిటీ పైన ప్రత్యేక శ్రద్ధ చూపెడుతూ అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కోట్ల రూపాయలను తీసుకురావడం జరిగింద న్నారు. రానున్న రోజుల్లో మంథని పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపైన పోటీ చేస్తున్న 13 మంది అభ్యర్థులను గెలిపించే విధంగా ప్రజల సహకారం



అందించాలని ఆయన కోరారు. పది సంవత్సరాలలో కానీ అభివృద్ధి గత సంవత్సర కాలం నుండి మంథని పట్టణంలో జరిగిందన్నారు . రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట మంథని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ అదిత , మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఛైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ముస్కుల సహేందర్ రెడ్డి, శ్రీపతి బానయ్య, వేముల లక్ష్మీ , సమ్మయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యం అభివృద్ధియే ధ్యేయం

-ఒక అవకాశం ఇవ్వండి

-20వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి చింతల గంగాధర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చింతల గంగాధర్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం వార్డులోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. విద్యార్థి, యువజన నాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా తనకున్న అనుభవాన్ని వార్డు అభివృద్ధికి వినియోగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా యువతకు, మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందజేస్తానని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో పెద్ద సంఖ్యలో యువకులు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఇనుముల విజేతకు వార్డు ప్రజల జన నీరాజనం

## 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ప్రచార జోరు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వార్డు పరిధిలో ప్రచారం నిర్వహి స్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లో జన నీరాజనం పడుతున్నారు. విజేత గెలుపు కోసం వార్డు ప్రజలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నమ్ముకున్న వారికి అండగా ఉండటానికి ఎంత వరకైనా పోరాడుతారని వార్డు ప్రజలు ఇనుముల విజేత సత్యనారాయణ ను గెలిపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషి నగర్ , రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్ష్మి దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని రకాల ఒత్తిడి వచ్చినను తామంతా ఇనుముల విజేత సత్యనారాయణ అండగా ఉండి గెలిపించుకుంటామని వార్డు ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు . ఏడవ వార్డు లో ఇతర పార్టీల కన్నా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ప్రచారం లో ముందున్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ గత పది సంవత్సరాల నుండి వార్డు లోని



ప్రజలకు భరోసాగా నిలిచిన ఇనుముల సత్యనారాయణకు ఈ ఎన్నికల సమయంలో మేము భరోసాగా ఉండి గెలిపించు కుంటామని వార్డు ప్రజలు ధీమా ఇస్తున్నారు. ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు నామ మాత్రమేనని ఈ వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. శనివారం 7వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లోని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ప్రచారం నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ మాట్లాడుతూ ఏడవ వార్డు ప్రజలు తనకు అండగా ఉంటూ ముందుకు నడిపిస్తున్నారని వారు తమ కుటుంబానికి ఇస్తున్న భరోసా తో మేము ఎల్లప్పుడూ వారి రుణపడి ఉంటామని ఆమె అన్నారు. ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఆప్యాయత ఏడవ వార్డులో విజేత గెలుపు పక్క అని ప్రజలు భరోసా ఇస్తున్నారు. ఈ ప్రచారంలో వార్డు పరిధిలోని అన్ని వర్గాల మహిళలు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగుల ప్రేమ్‌సాయి గెలుపు కోసం..

- కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం..
- 21వ వార్డులో ఫ్లడ్ లైట్ల ఏర్పాటు..
- కొత్త సీసీ రోడ్ల నిర్మాణం.. నా బాధ్యత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో గత 15రోజులుగా 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు కౌన్సిలర్‌గా నాగుల ప్రేమ్‌సాయి అన్ని వర్గాల ప్రజల సహకారంతో వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్నారు. దీనికి తోడు 21వ వార్డులో అపరిశుభ్రతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యతలు తీసుకోవడంతో వార్డు ప్రజలు గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఆ వార్డులో కుటుంబ సభ్యునిగా ప్రజల వాకిళ్లలో నిత్యం అన్ని కార్యక్రమాలలో ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటున్న నాగుల ప్రేమ్‌సాయికి వార్డు ప్రజలు అడుగడుగున నీరాజనం పడుతూ ప్రేమ్‌సాయి గెలుపు కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌సాయి గడప గడప తిరుగుతూ పోలింగ్ బ్యాలెట్ పత్రంలో మూడోవ నెంబర్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. వార్డులోని నిరుపేదలైన 58 పేద కుంటుంబాలకు ఉగాది తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్న ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి చేతుల్లో పెడుతానని నాగుల ప్రేమ్‌సాయి హామీ ఇచ్చారు. ఇదే విధంగా పాత అంబేద్కర్ చౌక్ నుండి గాంధీచౌక్ పోలీస్ స్టేషన్ వరకు ప్రధాన వీధుల్లో ఎంత ఖర్చు అయిన బరించి విద్యుత్ ఫ్లడ్ లైట్ల ఏర్పాటు, ఉగాది పండగ లోపు చేస్తామని, అదేవిధంగా రానున్న రెండు సంవత్సరాలలో పటిష్టమైన కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతానని ప్రేమ్‌సాయి ప్రజలకు హామీ ఇచ్చారు. దీనితో పాటు పేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చిన నేను అండగా నిలుస్తానని ప్రతి ఇంటికి ప్రేమ్‌సాయి అభయం ఇచ్చారు. ముఖ్యంగా మహిళలకు ప్రభుత్వ పరంగా అందవల్సిన సంక్షేమ పథకాలను వారికి అందేలా కృషి చేస్తానని ఒక్కసారి హస్తం గుర్తుపై ఈ నెల 11వ తేది బుధవారం ఓటు వేసి గెలిపించాలని ప్రేమ్‌సాయి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, నాగుల శ్రీనివాస్, నాగుల వేణుగోపాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట సుడిగాలిలా పర్యటించారు.



# 13వ వార్డులో బిఆర్ఎస్ జోరు

- విజయ కుమార్‌కు అండగా నిలిస్తున్న ప్రజలు

మంథని ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో ఉన్న మంథని విజయకుమార్ కు ప్రజలు అండగా నిలిచారు. వార్డులో విజయ్ కుమార్‌కు మంచి వ్యక్తిగా పేరు ఉండటంతో పాటు అందరికీ సహాయకారిగా ఉంటూ కలుపుకోలు గా ఉండే మంథని విజయకుమార్‌కు వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో భూస్వాములు గా ఉన్న వీరి కుటుంబం పేదలకు తమ భూములను దానం చేశారు. 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పుట్ట శైలజ , బిఆర్ఎస్ అభ్యర్థి విజయకుమార్ గెలుపు కోసం ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఈ వార్డులో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ మంది ఉండటంతో విజయకుమార్ కూడా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం కలిసి వచ్చిన అంశము. ప్రచారంలో అందరికన్నా ముందున్న విజయ్ కుమార్ గెలుపు కోసం వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. దీంట్లో భాగంగా శనివారం ఆయన వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# మంత్రి శ్రీధర్ బాబుతోనే మంథని మున్సిపాలిటీ అభివృద్ధి

**మంథని ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటీ రానున్న రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు ద్వారా అభివృద్ధి లో అగ్రస్థానంలో ఉంటుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని మూడవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేసి ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీకి కోట్లాది రూపాయల నిధులు అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు తీసుకు వస్తున్నారని అన్నారు. మంథని అభివృద్ధి పథంలో ముందుండా లంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కౌన్సిలర్ అభ్యర్థి శ్రీపతి బానయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుదల వెంకన్న, మాజీ కౌన్సిలర్ వికె రవి, మంథని సత్యం, రాకేష్, మహిళా నాయకురాలు అరికిల్ల మహేశ్వరి, అయేషాతో పాటుపలువురు పాల్గొన్నారు.






# ఆదర్శ పట్టణంగా చొప్పదండి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(ప్రభాతవార్త):

చొప్పదండి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దుతానని చెప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పట్టణంలోని 1,2,5,11,13 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. చొప్పదండి పట్టణంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నామని అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పా శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ కొట్టే అశోక్ ముద్దం తిరుపతి గౌడ్ ముద్దసాని రంగన్న మునిగాల చందు గుర్రం రమేష్ గౌడ్, గుణ కున మల్ల రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు పాల్గన్నారు మండల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 5 వ వార్డును అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుపుతా

## 5వ వార్డు అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని 5వ వార్డు ను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపే విధంగా తాను మంత్రి శ్రీధర్ బాబు ద్వారా నిరంతరం కృషి చేస్తానని 5వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5 వ వార్డులో ఆయన శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డ్ పరిధి లోని మహిళలకు ఉపాధి కల్పించే విధంగా తాము ప్రణాళికలను తయారు చేసుకున్నామని రానున్న రోజుల్లో వాటిని అమలు చేసే విధంగా మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా 5వ వార్డు పరిధిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారు. వార్డు పరిధిలోని మహిళలు, రైతులు, ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించడం విశేషం. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డికి వార్డు పరిధిలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కోసం సహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారు. అదేవిధంగా సహేందర్ రెడ్డి సోదరుడు కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి ఈ ప్రాంత రైతులతో మంచి సంబంధాలు ఉండటం తో రైతులు సైతం సహేందర్ రెడ్డి గెలుపు కోసం నడుం బిగించారు. అదేవిధంగా 5వ వార్డు పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇలాంటి కుటుంబం నుండి ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి విజయం నామ మాత్రమే అని వార్డు ప్రజలు అంటున్నారు. చదువుకున్న వ్యక్తిగా, న్యాయవాదిగా ఉండటమే కాకుండా మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరి తగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందు ఉండడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చదువుకున్న వ్యక్తి న్యాయవాది అయిన సహేందర్ రెడ్డిని గెలిపించుకుంటే వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వార్డు పరిధిలోని ప్రజలు భావిస్తున్నారు. శనివారం ప్రచారంలో ఆయన వెంట టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు మాజీ మున్సిపల్ చైర్మన్ రమ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్ అధిత తో పాటు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, అంబటి సత్యనారాయణ మాదేశి పద్మ , మోహన్ యాదవ్, జానీ ,నాగవెల్లి మహేష్, ఉప్పలపాటి జానీ ,కామని రమేష్, అంబటి సాయి కిరణ్, మిట్టపల్లి కిషోర్, దూడపాక రాజశేఖర్, మంథని సమ్మయ్య, గోరంట్ల సుధాకర్ పెరుకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యునిగా ఓటేసి గెలిపించండి..

## సేవకుడిగా పనిచేస్తా..

### 8వ వార్డులో దూసుకుపోతున్న తోట గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త :

వార్డు సభ్యునిగా ఓటేసి గెలిపించండి.. సేవకుడిగా పనిచేస్తానని 8వ వార్డు అభ్యర్థి తోట గంగాధర్ ప్రజలకు విన్నవించుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్ల ద్వారా ఎన్నిక అవుతున్న నాయకులు ప్రజల పట్ల యజమానుల్లా వ్యవహరిస్తున్నారని ఒక్కసారిగా వార్డు కౌన్సిలర్గా తనను గెలిపిస్తే.. నాయకుడిగా కాకుండా జీవితకాలం సేవకుడిగా పనిచేస్తానన్నారు. కోరుట్ల మున్సి పాలిటీలోని 8వ వార్డు కౌన్సిలర్ గా తోట గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో, వార్డులోని ప్రజలతో కలిసి సుడిగాలికా పర్యటిస్తున్నారు. ఈ నెల 11న జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో 8వ వార్డు సభ్యునిగా తనను గెలిపిస్తే.. వార్డు సమగ్ర అభివృద్ధి తన వంతుగా కృషి చేస్తానంటూ శనివారం వార్డులో ఇళ్ళు ఇళ్ల తిరుగుతూ ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డులోని గల్లీలలో సీసీ రోడ్లు, చక్కటి మురికికాల్వల నిర్మాణం, ఉన్న వాల్వల పరిశుభ్రత, పరిశుభ్రమైన మంచినీరు, విద్యుత్ దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలను వెనువెంటనే కల్పిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.



# దూకుడు పెంచిన జనసేన

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ప్రజల మద్దతుతో ప్రచారంలో దూకుడు పెంచారు, 38వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రావణి కిషోర్. శనివారం కరీంనగర్ లక్ష్మీ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అవకాశం కల్పించాలని కోరారు. 38వ డివిజన్ అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటూ తమ 38వ డివిజన్ లో జనసేన విజయం తథ్యమని నినాదాలు చేస్తూ, అభ్యర్థి శ్రావణి కిషోర్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయడం విశేషం.



# 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంతటి పుష్పలతను గెలిపించండి

## ఎమ్మెల్యే విజయ రమణారావు.

(సుల్తానాబాద్), కాల్వ శ్రీరాంపూర్

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికలలో 10 వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంతటి పుష్పలత ను గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓటర్లను కోరారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని 10 వ గాంధీనగర్ లో అంతటి పుష్పలత కు మద్దతుగా ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. అనంతరం గాంధీనగర్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు చిలుమోజు వీరాచారి, గోలి శ్రీనివాస్, పరిపాటి రవీందర్ రెడ్డి, కల్లేపల్లి మోహన్, ఎల్లే శ్రీనివాస్, ఎల్లె ప్రభాకర్, కామని అజయ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, నల్ల పోచమలు తో పాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గాంధీనగర్లో గత కొన్ని ఏళ్లుగా గొప్పలు చెప్పుకునే తప్ప పనులు చేసింది ఏమీ లేదని కల్లబొల్లి మాటలతో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలను మోసం చేశారని అందరికీ తెలుసని పేర్కొన్నారు. గాంధీనగర్ లోని అసైన్డ్ భూములను ఎమ్మెల్యే గెలవగానే క్లియరెన్స్ చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ జడ్పిటిసి అయిల రమేష్, సామల యమున, కాంగ్రెస్ నాయకులు పల్లా సురేష్, పల్లా మురళి, దాన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంతటి పుష్పలత, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.








# హుజురాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం..

## జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్ల విజయం సాధించబోతుందని, అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురబోతున్నదని జూబ్లిహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జోస్యం చెప్పారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రాష్ట్ర ఎస్సి సెల్ మాజీ కార్యదర్శి దొంత రమేష్‌ను కలుసుకుని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల ఎన్నికల తీరుపై సమగ్రంగా 60 వార్డులపై సునిశితమైన పరిశీలన చేసారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో దొంత రమేష్ సారథ్యంలో కొత్తపల్లి పరిధిలోని 12, 24, 14, 18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు, ఓటములపై సమగ్ర పరిశీలన చేసిన నవీన్ యాదవ్ దొంత రమేష్ పనితీరును అభినందించారు. ఇదే మాదిరిగా మిగత వార్డులలో అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఓటర్‌కు చేరువకావడానికి బలమైన భరోసా, నమ్మకం కల్పించాలన్నారు. ఆయా వార్డులలో ఇప్పుడు ఎన్నికల సమయంలో ఇస్తున్న హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఇది ఇలా ఉండగా శనివారం ఉదయం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గంలో 2023కు ముందు ఉన్న స్థితిగతులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క మున్సిపాలిటీకి 15కోట్ల రూపాయల చొప్పున 30కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రెండు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరగిందని వివరించారు. ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం గ్రామస్థాయి నుండి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని నవీన్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 11న జరుగనున్న మున్సిపల్ పోలింగ్‌లో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్, జమ్మికుంట సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేసి రానున్న కాలంలో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్గూరి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కె సుగుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జూపాక సంపత్, నాంపెల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, పంజాల సతీష్, రాణిలతో పాటు వందలాది మంది కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

# ఎన్నికల పరిశీలకులు.. జర ఇదర్ దేఖోసాబ్..

## జమ్మికుంటలో ఇదేం గలీజ్ దందా...?

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

గ్రామ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల అధేశాల మేరకు నియమ నిబంధనలకు లోబడి ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఓట్ల లెక్కింపు అయిపోయేంత వరకు ఎన్నికల కమీషన్ అధేశించిన అంశాలను తూచ తప్పకుండా స్థానిక ఎన్నికల అధికారులు హుజురాబాద్, జమ్మికుంటకు వచ్చిన ఎన్నికల పరిశీలకులు 15రోజులు గడుస్తున్న ఎక్కడ ఉన్నారో...? ఏం చేస్తూ ఉన్నారో..? జిల్లాకు రాష్ట్రానికి నిత్యం ఏం సమాచారం ఇస్తున్నారో..? వారి ఆత్మలకు.. భగవంతుడికే తెలుసు.. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో బ్రాండి షాపులు, బార్లు కొంత మేరకు ఎన్నికల నియమవాళి పాటిస్తున్న రెండు మున్సిపాలిటీలలో బెల్ట్‌షాపులు మాత్రం పూర్తి స్థాయిలో ఎక్సైజ్ అధికారులు అరికట్టలేకపోవడంతో అక్కడక్కడ పగలు, రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు యదావిధిగా కొనసాగుతున్నాయని, ఎన్నికల పరిశీలకు సాబ్.. జర ఇదర్ దేఖో సాబ్.. జమ్మికుంటలో ఇదేం గలీజ్ దందా..? ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయా..? లేదా..? రాత్రి 11.00గంటల ప్రాంతంలో పట్టణంలోని 7వ వార్డు ప్రాంతంలో మద్యంబాబులు మందు సేవిస్తున్న దృశ్యాలను ప్రజలు ఫోటోలు, వీడియోలు తీస్తున్న సంఘటన జమ్మికుంట పట్టణంలో అక్కడక్కడ ఇలాంటి దృశ్యాలు రాత్రి వేళల్లో దర్శనమిస్తున్నాయి. ఇంత జరుగుతున్న ఎన్నికల పరిశీలకులు గానీ, ఎక్సైజ్ పోలీసులు కానీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఓట్లు వేసే సమయం మరో ఐదు రోజులు ఉన్నప్పటికి.. తొందరపడి ఒక కోయిల ముందే కూసినట్లు ఆ రాజకీయ పార్టీకి చెందిన నేతలు శుక్రవారం రాత్రి ఇంటింటికి తిరిగి మద్యం పంపిణీ చేయడం పట్ల ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంతకి హుజురాబాద్, జమ్మికుంట పట్టణంలో ఎన్నికల నియమ, నిబంధనలు ఉన్నాయా..? లేవా..? ఎన్నికల అబ్జర్వర్లు రెండు పట్టణాలలో ప్రజలకు వివరణ ఇవ్వవల్సి ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..

## మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి పట్టం కట్టండి..

## మంత్రులు తుమ్మల, పొన్నం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుక్షణం సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం నిత్యం శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సంక్షేమ పథకాల అమలు కోసం అహర్నిశలు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా 106 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఫిదా అవుతున్న జనం మరోమారు మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టం కట్టబోతున్నారని నిన్న గాక మొన్న జరిగిన హైద్రాబాద్, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే ఉప ఎన్నిక రిపీట్ కాబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి తుమ్మల నాగేశ్వర్‌రావు, బిసి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వెల్లడించారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, జూబ్లిహిల్స్ నవీన్ యాదవ్‌లు హాజరుకాగా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఘనంగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 30వార్డుల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. అశేశంగా తరలివచ్చిన పట్టణ ప్రజలను ఉద్దేశించి మంత్రులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48గంటల్లోపే రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని, గృహాలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేద ప్రజలు పదేళ్లుగా కలలు కన్న ఇందిరమ్మ ఇండ్లు పేదల సంక్షేమాన్ని కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన పేదలందరికి ఉచితమైన సన్నబియ్యాన్ని అమలు చేస్తున్నామని మంత్రులు తుమ్మల, పొన్నంలు సమావేశంలో తేల్చిచెప్పారు. ఇలాంటి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో ఆదర్శంగా రాష్ట్రంగా నిలిచిందని, వారు అన్నారు. ప్రజలకు నిత్యం సేవకులుగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు రాష్ట్రమంతటా అన్ని ఎన్నికల్లో నాటి నుండి నేటి వరకు ఆదారిస్తున్నారని మంత్రి తుమ్మల అన్నారు. రాబోయే కాలంలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే.. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇక మిగిలిందల్లా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపేనని మంత్రులు తుమ్మల, పొన్నంలు తేల్చిచెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సుదీర్ఘంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల పాలనకు జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలు ఒక రిఫరెండమ్ అన్నారు. జూబ్లిహిల్స్ భారీ మెజార్టీతో గెలుపొందిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, అన్ని సర్వేలు

తేల్చిచెబుతున్నాయని పొన్నం ప్రభాకర్ అన్నారు. రేపు రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో రెండు మున్సిపాలిటీలలోని సమస్యలను పరిష్కరిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రజలకు హామీ ఇచ్చారు. రేపు ఉగాది తర్వాత నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను, దానికి సంబంధించిన వడ్డీలను కట్టుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు.

**ప్రత్యేక పివి జిల్లా కోసం.. సభలో జెఎసి నినాదాలు..**

హుజురాబాద్ పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లు మాట్లాడుతుండగా ప్రచార సభలో జిల్లా సాధన సమితి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ దివంగత ప్రధాని, హుజురాబాద్ గడ్డపై పుట్టిన పివి నర్సింహారావు పేరున పివి జిల్లా ఏర్పాటు చేయాలని సాధన సమితి నాయకులు నినాదాలు చేసారు. వారిని అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకున్నప్పటికి హోరు జోరు ఆగలేదు.. హుజురాబాద్ జిల్లాను పివి నర్సింహారావు పేరున ప్రకటించవల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, రేపు రాష్ట్రంలో జరిగే కొత్త జిల్లాల పునర్విబజనలో కాంగ్రెస్ పార్టీ పివి నర్సింహారావుపై ఉన్న హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో పివి జిల్లా ప్రకటించాలని సాధన సమితి నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి కార్యదర్శి పత్తి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, హుజురాబాద్ మార్కెట్ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఐదు మండలాల అధ్యక్షులు, హుజురాబాద్, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపాలిటీలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో.. మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులకు మంత్రుల దిశ నిర్దేశం..**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లు ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేసారు. హుజురాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల సభ ముగిసిన అనంతరం జమ్మికుంటలో సభ లేనప్పటికి మంత్రులు స్థానిక హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, పిసిసి కార్యదర్శి పత్తి కృష్ణారెడ్డిలు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపాలిటీలలో పోటిచేస్తున్న 30మంది అభ్యర్థులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఒడితల ప్రణవ్ 30వార్డులలోని పార్టీ అభ్యర్థుల స్థితిగతులను మంత్రుల ముందు వివరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఓట్లు అడగాలని పోటీ చేస్తున్న మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులను మంత్రులు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఓటును అమ్మేసుకుంటే.. ప్రశ్నించే గొంతు నొక్కేసుకున్నట్లే

**-ఏ పార్టీ కాదు.. ఏ పాటి వాడో చూడు'..**

**-జాతీయ మానవ హక్కుల కమిటీ**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఓటు అనేది కేవలం కాగితం మీద ముద్ర కాదని, మన తలరాతను మార్చే అస్త్రమని జాతీయ మానవ హక్కుల పెద్దపల్లి జిల్లా కమిటీ స్పష్టం చేసింది. నేడు రాజకీయాల్లో రాజ్యమేలుతున్న ధన ప్రవాహంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు ఓటర్లను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.'అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు.. ఏ పాటి వాడో చూడాలి' అన్న కాళోజీ సూక్తిని ఆదర్శంగా తీసుకుని, అభ్యర్థుల గుణగణాలను బేరీజు వేయాలని కోరారు. ఎన్నికల సమయంలో పంచే డబ్బుకు ఆశపడి ఓటు వేస్తే, ఐదేళ్ల పాటు మన కష్టాలను ప్రశ్నించే నైతిక హక్కును కోల్పోతామని హెచ్చరించారు. ఎన్నికల రోజును విహారయాత్రగా భావించకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఒక్క ఓటుతో ఏమవుతుంది అనే నిరక్ష ్యం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బు పంచుతూ ఎన్నికలను 'వ్యాపారం'గా మార్చేశారని వారు దుయ్యబట్టారు. రామగుండం కార్పొరేషన్ తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీల ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి బాపురెడ్డి, ఎం. రాజేష్, ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఇంజం సాంబశివరావు, జిల్లా నాయకురాలు శ్రీదేవి మరియు ఇతర జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# పాటల హోరు.. ప్రచారం జోరు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఔ పురపాలక సంఘాల ఎన్నికల నేపథ్యంలో ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతోంది. శాసనసభ ఎన్నికలకే పరిమితమైన ప్రచార పాటలు ఇప్పుడు పురపాలిక ఎన్నికల్లోనూ జోరుగా వినిపిస్తున్నాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రంగా పోటీ చేస్తున్నవారు సైతం తమ వార్డు పేరు, ఎన్నికల గుర్తు, హామీలు కలిసివచ్చేలా ప్రత్యేక పాటలు కట్టించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఆటోలు, ఇతర వాహనాలకు లౌడ్‌స్పీకర్లు అమర్చి ఉదయం నుంచి రాత్రివరకు పాటలతో ప్రచారం సాగుతోంది. అభ్యర్థుల ఫొటోలు, గుర్తులతో వాహనాలన్నింటినీ ఫ్లెక్సీలు, బ్యానర్లతో అలంకరిస్తూ హోరెత్తిస్తున్నారు. కొందరు అభ్యర్థులు ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులు, గెలిస్తే చేపట్టబోయే కార్యక్రమాలను పాటల రూపంలో వివరించగా, మరికొందరు ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎత్తిచూపేలా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఈ ప్రచార పాటలు ఓటర్లలో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా యువత, మహిళలు వీటిపై ఆసక్తి చూపుతున్నారు. సులభంగా గుర్తుండిపోయే పదాలు, స్థానిక సమస్యల ప్రస్తావనతో కూడిన పాటలు ఓటర్ల మధ్య చర్చకు దారితీస్తున్నాయి.ప్రత్యక్ష ప్రచారంతో పాటు సోషల్ మీడియాను కూడా విస్తృతంగా వినియోగి స్తున్నారు. వార్డుల వారీగా ఓటర్ల ఫోన్ నంబర్లు సేకరించి వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేశారు. రోజూ ప్రచార ఫొటోలు, వీడియోలు, పాటల ఆడియోలు గ్రూపుల్లో షేర్ చేస్తూ ప్రచారాన్ని మరింత విస్తృతంగా తీసుకెళ్తున్నారు. మొత్తంగా పురపాలక ఎన్నికల్లో పాటల ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా మారింది. సంప్రదాయ ప్రచారానికి సృజనాత్మకతను జోడిస్తూ సాగుతున్న ఈ హడావుడి ఎన్నికల వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చుతోంది.

# పెద్దపల్లి వార్త



## సింగరేణి గనుల్లో ఎన్నికల ప్రచారానికి నో ఎంట్రీ

నిబంధనలు ఉల్లంఘిస్తే వేతనంలో కోత

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పరిధిలోని అన్ని బొగ్గు గనులు, విభాగాల ప్రాంగణాల్లో ఎలాంటి ఎన్నికల ప్రచారాలు నిర్వహించకూడదని యాజమాన్యం కచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాల్సిన తరుణంలో, పని ప్రాంతాల్లో ప్రచారాల వల్ల విధులకు ఆటంకం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఏ రాజకీయ పార్టీ, అభ్యర్థి గనుల లోపల ప్రచారం చేయడానికి అనుమతి లేదని, ఒకవేళ ఎవరైనా ఉద్యోగులు పని ప్రదేశాల్లో ప్రచారాలు నిర్వహించినా లేదా వాటిలో పాల్గొన్నా వారిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ సమయానికి సంబంధించిన వేతనంలో కోత విధిస్తామని యాజమాన్యం హెచ్చరించింది. నిబంధనలు అతిక్రమించి సంస్థ ప్రాంగణాల్లో ప్రచారానికి ప్రయత్నించే రాజకీయ పక్షాల వివరాలను ఎన్నికల కమిషన్ అధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీతో పాటు ఇతర సంఘాలు కూడా ఫిబ్రవరి 11 వరకు ఎలాంటి గేట్ మీటింగ్‌లు నిర్వహించకుండా సహకరించాలని యాజమాన్యం కోరింది. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనను దృష్టిలో ఉంచుకుని గనుల ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా కార్మికులు, నాయకులు సహకరించాలని సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

## వార్డు అభివృద్ధి ప్రథమ లక్ష్యంగా పనిచేస్తా

అర్హులందరికీ సంక్షేమ పథకాలుఅందజేస్తా

9వ వార్డు స్వతంత్ర అభ్యర్థి వారణాసిమల్లవ్వ తిరుమలయ్య

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ మున్సిపల్ 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని, మరోసారి తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని స్వతంత్ర అభ్యర్థి వారణాసి మల్లవ్వ తిరుమలయ్యవార్డు ప్రజలను కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శనివారం ఇంటింటికీ తిరుగుతూ,గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఇప్పటికే ప్రధాన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరించామని, ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.వార్డులో మిగిలిపోయిన పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని,ఎన్నికల కోడ్ ముగియగానే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు!!మంజూరు చేయించడంతో పాటు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం నేరుగా ప్రజలకు అందేలా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఓటర్లు ఆపిల్ గుర్తుపై ఓటు వేసి,తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో వార్డు ప్రముఖులు,మహిళలు మద్దతుదారులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ పనులు ప్రారంభించిన సర్పంచ్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా తారకరామకాలనీలో గతంలో విద్యుత్ సమస్యలు ఉండి విద్యుత్ అంత రాయం ఉండేదని ఈ సమస్యను గుర్తించి విద్యుత్ అంతరాయం లేకుండా ఉండే విధంగా శనివారం ప్రజా బాట కార్యక్రమంలో ఎక్స్‌ప్రెస్ లైన్ కలుపుతూ తారకరామ కాలనీ లో పనులను గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ప్రారంభించారు.

## పెద్దపల్లిలో ముగిసిన 'కృషి సఖి'ల ప్రకృతి వ్యవసాయ శిక్షణ



సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే లక్ష ్యంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా సుస్థిర వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కృషి సఖిల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. మండలంలోని బ్రాహ్మణపల్లి రైతువేదికలో ఈ నెల 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణ ముగింపు సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పొందిన కృషి సఖిలకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేయడానికి 15 క్లస్టర్లను ఎంపిక చేశామని, ఒక్కో క్లస్టర్‌లో 125 మంది రైతులను ప్రకృతి సాగు వైపు మళ్లించడమే లక్ష ్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు కాంత రావు, డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, అంజనీ, వ్యవసాయ అధికారులు అలివేణి, అనిత, ప్రతినిధులు రాజేష్, శివ, రైతు శిక్షకులు సుధాకర్, శిక్షణ పొందిన కృషి సఖిలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదం నుండి బయటపడ్డ జేఎల్ఎం

**ఓదెల, ప్రభాతవార్త:**ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తుండగా జూనియర్ లైన్ మెన్ మధుకర్ ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ నుండి కింద పడ్డారని విద్యుత్ శాఖ పోత్కపల్లి ఏఈ చంద్రశేఖర్ తెలిపారు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితున్ని హుటాహుటిన జమ్మికుంట రామ హాస్పిటల్ కు తరలించామన్నారు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పెను ప్రమాదం తప్పి పోల్ పైనుండి కింద పడి చేయి భుజానికి బలమైన దెబ్బ తగిలిందని జూనియర్ లైన్మెన్ మధుకర్ కు ఎలాంటి ప్రమాదం లేదని అన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్న సిబ్బంది కోసం ఈ ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్టీపీసీ టీటీఎస్ లోని ఎంప్లాయ్ డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. ఈ కేంద్రం ఫిబ్రవరి 7 మరియు 8 తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. అర్హులైన ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

## రాజకీయ ప్రేరేపిత సమ్మెకు దూరంగా బి.ఎం.ఎస్

**ఫిబ్రవరి 12న విధులకు హాజరుకావాలని పిలుపు**



యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

రాజకీయ ఉద్దేశ్యాలతో కొన్ని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఫిబ్రవరి 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) మద్దతు ఇవ్వడం లేదని, ఆ సమ్మెలో తాము పాల్గొనబోమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి స్పష్టం చేశారు. ఒడిశా రాష్ట్రం పూరీలో జరుగుతున్న బి.ఎం.ఎస్ 21వ త్రైవార్షిక మహాసభల సందర్భంగా ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నాలుగు కార్మిక కోడ్‌లను బి.ఎం.ఎస్ సూత్రప్రాయంగా స్వాగతిస్తోందని, వేతన కోడ్, సామాజిక భద్రతా కోడ్‌లు కార్మికుల హితాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకువచ్చిన చారిత్రాత్మక సంస్కరణలని వారు పేర్కొన్నారు. మిగిలిన రెండు కోడ్‌లలోని కొన్ని నిబంధనలపై ఉన్న అభ్యంతరాలను ఇప్పటికే కేంద్ర కార్మిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన కార్మిక నియమావళి నోటిఫికేషన్‌లను స్వాగతిస్తున్న తరుణంలో, కార్మిక అనుకూల విధానాలకు మద్దతు ఇస్తూనే రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు దూరంగా ఉండాలనే స్పష్టమైన వైఖరితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

చొప్పదండి వార్త

# పుర ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌కు చుక్కెదురు

**ప్రచారాన్ని అడ్డుకున్న బి ఫామ్**

**అందని అభ్యర్థి కోమలత**

**కారు ఎక్కి వెళ్ళిపోయిన మాజీ ఎమ్మెల్యే**

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో మాజీ శాసన సభ్యుడు సుంకే రవిశంకర్ కు చుక్కెదురు అయ్యింది. పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ పట్టణంలోని ఆరో వార్డులో ప్రచారాన్ని నిర్వహించేందుకు వచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ఇల్లు ఇల్లు తిరుగుతూ పాత వెదురుగట్ట దారి వరకు వచ్చారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు .అదే సమయంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి టికెట్ ఆశించి బీఫామ్ అందని అభ్యర్థి కల్లేపల్లి కోమలత అక్కడికి



చేరుకొని సుంకే రవిశంకర్ ప్రచారాన్ని అడ్డుకున్నారు. తమ వార్డులో ప్రచారం ఎలా చేస్తున్నారని తమకు పార్టీ టికెట్టు ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపిస్తూ ప్రచారాన్ని అడ్డుకున్నారు. తమకు ఆలోచన లేకున్నా మాజీ ఎమ్మెల్యేని టికెట్ ఇస్తానని ఫోన్ చేసి మోసం చేశారని తెలిపారు. ఈ సంఘటనతో అక్కడ ఉన్న ప్రచారానికి వచ్చిన మహిళలందరూ ఒక్కసారి అయోమయానికి గురైనారు .తనకు టికెట్ ఇస్తానని మోసం చేశారని అక్కడ వారితో వాగ్వాదానికి దిగారు. మాట్లాడదమమ్మ దాని గురించి తొందరెందుకు అని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్న మాటల పరంపర అలాగనే కొనసాగింది. చివరికి పరిస్థితి బాగాలేదని గమనించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కారు ఎక్కి అక్కడి నుండి వెళ్లిపోయారు. అక్కడ ఉన్న కార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. బి ఫాములు అందజేసిన రోజున కూడా కల్లేపల్లి కోమలత మహేష్ దంపతులు గంగాధర మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పురుగుల మందు డబ్బుతో వారు ఆందోళన చేపట్టారు .ప్రచారానికి వారు ఉన్న ఆరో వార్డుకు రావడంతో మళ్లీ ఎందుకు వచ్చావని వారు అడ్డుకున్నారు.

## క్షతగాత్రునికి ఆర్థిక చేయూత నిచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ఎలిగేటి వెంకటేశం గత శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆ క్షతగాత్రున్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించి ఆర్థిక చేయూతను అందించి ,మానవత్వాన్ని చాటుకున్నారు . ఈ మేరకు పదివేల నగదును వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు .నాణ్యమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్ల కృష్ణ హరి, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టా అశోక్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర లో అన్న ప్రసాదం అందజేసిన భక్తులు

**16 సంవత్సరాలుగా నిర్విరమంగా**

**అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహణ**

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ బీర్పూర్ లక్షీ ్మ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రథోత్సవం ముందు రోజు రథోత్సవం రోజు వచ్చే భక్తులందరికీ గుట్టపైన అన్న ప్రసాదం అందజేశారు. 16 సంవత్సరాల ముందుగా అక్కినపల్లి రాజయ్య భాగ్యలక్షి ్మ దంపతులు స్వామివారికి అన్నదాన కార్యక్రమం ప్రారంభించి తర్వాత నుండి ప్రతి సంవత్సరం నిర్వీరమంగా కొనసాగిస్తున్నాట్టు తెలిపారు.అన్న ప్రసాద కార్యక్రమంలో కాలం గడుస్తున్న కొద్దీ ప్రతి సంవత్సరం ఇతర ప్రాంతాల కు చెందిన స్వామివారి భక్తులు బీర్పూర్ గ్రామానికి చెందిన ప్రజలు కూడా అన్న ప్రసాదానికి దాతలుగా ముందుకు వస్తున్నరాని ఈ సంవత్సరం కూడా స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమంలో దాతలు భాగస్వామ్యమయ్యారని తెలిపారు. ఇలా ప్రతి సంవత్సరం దాతల సహకారంతో తము మొదలుపెట్టిన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్విరమంగా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. తమకు తోచినంతలో భగవంతునికి దర్శనముకు వచ్చే భక్తులకు సేవ చేసుకుంటున్నామని ఈ అవకాశం దేవుడు తమకు ప్రసాదించిన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమంలో 16 సంవత్సరాల ముందు భాగస్వామ్యం అయి నిర్వీరమంగా కొనసాగిస్తూ అన్న ప్రసాద దాతగా ఉంటున్న అక్కినపల్లి రాజయ్య భాగ్యలక్షి ్మ దంపతులను అభినందిస్తూ నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని , ఆలయ అధికారులు, కమిటీసభ్యులు స్వామి వారి భక్తులు ధన్యవాదములు తెలిపినట్టు తెలిపారు.

## మంథనిలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్

**మంథని నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



సీఎం కప్ మంథని నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ శనివారం మంథని కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మంథని నియోజకవర్గంలోని 10 మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ క్రీడలను మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి, పెద్దపెల్లి జిల్లా క్రీడాధికారి సురేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు.శనివారం జరిగిన బాలికల క్రీడోత్సవాలలో మంథని, ముత్తారం, కమాన్పూర్, రామగిరి, మంథని అర్బన్, మల్హర్ రావు, కాటారం, మహా ముత్తారం, పలిమెల, మాహదేవ్ పూర్ మండలాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం జరిగిన క్రీడా పోటీలలో కోకో విభాగంలో మొదటి బహుమతి కాటారం, రెండవ బహుమతి మంథని అర్బన్, కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి కాటారం, రెండవ బహుమతి మహదేవ్పూర్, వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి కాటారం రెండవ బహుమతి మహాముత్తారం టీమ్ లు గెలుపొందాయి.మంథని నియోజకవర్గ క్రీడల ఇంచార్జ్ కొమురోజు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మాధురి,డాక్టర్ దుమ్మటి రవి, సమ్మయ్య, లతో పాటు నియోజకవర్గంలోని 35 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వినూత్న ఆలోచన



గంగాధర,ప్రభాత వార్త :

మండలంలోని రంగారావు పల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య ప్రభ్నుత్వ అందిస్తున్న రేషన్ బియ్యం రేషన్ షాపు ల వద్ద క్యూ లైన్ లో నిలబడలేక అవస్థలు పడుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కొరకు వినూత్న ఆలోచన చేపట్టి జననీ ట్రస్టు ద్వారా ప్రత్యేకమైన వాహనంలో వారి ఇంటి వద్దకే రేషన్ బియ్యం చేర్చే కార్యక్రమాన్ని జనని ట్రస్ట్ వ్యవస్థాపకులు,సర్పంచ్ దాసరి శంకరయ్య శనివారం రోజున రేషన్ షాప్ ల వద్ద ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య,ఉపసర్పంచ్ ద్యావ బహదురు రెడ్డి,వార్డు సభ్యులు బండ అంజయ్య,బోనాల లావణ్య,న్యాతారి లింగయ్య,గాలి లక్షి ్మ, గాలి వర్షిత, జక్కుల ప్రశాంత్,దుమల అరుణ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ శ్రీనివాసభవాని శంకర దేవాలయంలో వార్షికోత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాసాం జనేయ, భవాని, శంకర దేవాలయం లో వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం రోజు మూడవరోజు పూర్ణాహుతి స్థాపిత దేవత ప్రధాన కలశ ఉద్వాసన మహా అన్నదాన ప్రసాద వితరణ, సాయంత్రం పురవీధులలో స్వామివార్ల శోభాయాత్ర ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్,ఫ్యామిలీ మెంబర్,బాసెట్టి లవ కుమార్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ మంచాల గోపాల్,గౌరిశెట్టి రాజు, ధర్మకర్తలు గౌరిశెట్టి గణేష్, బంగ్లా శేఖర్, రాగి వెంకటేశం, వొల్లాల సత్తయ్య, గౌరిశెట్టి సాధన, అనుమల్ల ఉమాభారతి, ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రంగి, శంకమోళి, రుద్రంగి గోపాలకృష్ణ, రుద్రంగి రాఘవేంద్ర శర్మ, శ్రీమాన్ నంబి నర్సింహ చార్యులు, సూరజ్ శర్మ, తిగుళ్ళ సూర్యనారాయణ శర్మ, రుద్రంగి మహదేవ్, బండారు జగన్,,విష్ణు, రాంగోపాల్, బండపల్లి జగన్, శ్రీమాన్ విజయ్ కుమార్, రంజిత్ కుమార్ ఆచార్య, శ్రీనివాసచారి, బాలాజీ సేవా సమితి అధ్యక్షుడు చిలక రాజన్న, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా పశువైద్య శిబిరాలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త



మండలంలోని పెగడపల్లి,కూనారం గ్రామలలో శనివారం ఏర్పాటు చేసిన మెగాపశువైద్య శిబిరాలు విజయవంతమయ్యాయి.తెలంగాణ ప్రభుత్వ పివి నరసింహారావు పశు వైద్య కళాశాల వారు నిర్వహించిన ఈ శిబిరానికి రైతులు తమ పశువుల కు వైద్య చికిత్సలు చేయించారు.పెగడపల్లిలో పశు వైద్య కళాశాల న్యూట్రిషన్ ప్రొఫెసర్ డాక్టర్ నళిని,(హైదరాబాద్) ఎన్ఎస్ ఎస్ అధికారి అమృత్ కుమార్,గ్రామ సర్పంచ్ ఆరెల్లి రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాసరెడ్డి,కూనరంలో డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ సర్జరీ ప్రొఫెసర్ ప్రవళిక,డా.జూనేద్ రహమాన్,గ్రామ సర్పంచ్ మంతెన రాజయ్య,ఉప సర్పంచ్ తిరుపతి లు వైద్య శిబిరాలను ప్రారంభించారు.విద్యార్థులు పశువులకు వైద్య చికిత్సలు అందించారు.343 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు 176దూడలకు నట్టల నివారణ మందులు 8 పశువులకు శస్త్ర చికిత్సలు చేశారు.ఈ శిబిరంలో వైద్య కళాశాల వైద్య అధ్యాపకులు సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ దినేష్,40 మంది వైద్య కళాశాల బృందం,శ్రీరాంపూర్ పశు వైద్యాధికారులు డాక్టర్ సురేష్ గౌడ్,డాక్టర్ సునీత,జెవిఓ లు అశోక్,బాబు పాషా,సురేష్, నక్కల శ్రీనివాస్,గోపాలమిత్ర వంశీ,సారయ్య,రవీందర్ పాడి రైతులు పాల్గొన్నారు.

## భయం వీడితేనే ఉత్తమ ఫలితాలు

-ఎస్సై ప్రశాంత్ రెడ్డి

-పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



భయం వీడి పరీక్షలకు సిద్ధమైతేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎస్సై ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఆశించిన ఫలితాలు సాధిస్తామన్నారు. లక్ష్యంతో ముందుకు సాగితేనే ఉన్నత స్థానాల్లో గెలుస్తారని, అప్పుడే తల్లిదండ్రులు కానున్న కలలను మనం నెరవేర్చిన వారమవుతామన్నారు. పరీక్షలు రాసి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకులపై ఆయన సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మానుక సత్యం, వార్డు సభ్యుడు రాజు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో నీటి సమస్య పరిష్కారం

బిజెపి మండలాధ్యక్షుడు బాలాజీ



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** గ్రామాల్లో తలెత్తిన మంచినీటి సమస్యను ఎంపీ నిధులతో పరిష్కరిస్తామని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో ఒకటవ వార్డులో బోరుబావి వేసి మోటర్ బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని కేంద్ర హోంశాఖ మంత్రి , ఎంపీ బండి సంజయ్ కుమార్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ దృష్టికి తీసుకెళ్లడంతో ఎంపీ లార్డ్స్ నిధుల తో ఒకటవ వార్డులో బోరు, బిగించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సైతం ప్రజలకు తాగునీటి ఎద్దడి సమస్య లేకుండా ఎంపీ నిధులతో సమస్యలు పరిష్కారం. ఇక్కడ సర్పంచ్ బోయిని దేవరాజు, బిజెపి మండల కోశాధికారి వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు వేల్పుల మహిపాల్, ఎక్కలదేవి హరీష్, అరె నర్సింగం, చెరుకు నరేష్, ఎక్కలదేవి శ్రీనివాస్, ఎక్కలదేవి భూమయ్య, పుట్టయ్య లు ఉన్నారు.

## వార్డును అభివృద్ధి పథంలో ముందు ఉంచుతా

**ఇంటింటికీ వెళ్లి కుంకుమ తిలకం దిద్ది.ఆశీస్సులు కోరిన జ్యోతి**

**40 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల వేళ 40వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడువాల జ్యోతి లక్ష్మణ్ శనివారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు.భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా వార్డులోని మహిళా ఓటర్లకు కుంకుమ దిద్ది, వారికి నమస్కరిస్తూ మద్దతు కోరడం స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది.ప్రతి ఇంటి గడప తొక్కిన జ్యోతి లక్ష్మణ్ ,అక్కా చెల్లెళ్లను ఆత్మీయంగా పలకరిస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసు కున్నారు.తాను గెలిచిన వెంటనే వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, ముఖ్యంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ఆమె హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధికి చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు.అభ్యర్థి జ్యోతి లక్ష్మణ్ కు వార్డు మహిళల నుంచి బ్రహ్మరథం పట్టి, హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## విద్యతో పాటు ఆటలపై దృష్టి సారించాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యతోపాటు ఆటలపై దృష్టి సారించాలని సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ సూచించారు. శనివారం వేములవాడ నియోజకవర్గస్థాయి సీఎం కప్ పోటీలు రుద్రంగి లో జరిగిన క్రీడపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధర్మారం జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి ని కనబరచి జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభని కనబరచి రాష్ట్ర స్థాయికి అట్లాగే జాతీయ స్థాయిలో ఆడాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేలా కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు రేణుక నువ్వు అభినందించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళి నాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పట్టణాభివృద్ధి ప్రథమ లక్ష్యం

బిజెపి అభ్యర్థులను గెలిపించండి

అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం

బిజెపి నాయకులు కొండా లక్ష్మణ్ విస్తృత ప్రచారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యంగా బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు పనులు చేస్తారని బిజెపి నాయకులు కొండ లక్ష్మణ్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.!!మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు మద్దతుగా బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్, భోగ శ్రావణి శనివారం పట్టణంలోని 21,23,29,31, 32,33,34,36, 45 49,వార్డులలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశం కోసం , ధర్మం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, అదే స్ఫూర్తితో మన ధర్మాన్ని మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.జగిత్యాల పట్టణంలోని మొత్తం 50 వార్డులలో బీజేపీ మహిళలకు పెద్దపీట వేసిందని, ఏకంగా29 వార్డులను మహిళా అభ్యర్థులకు కేటాయించి వారి రాజకీయ సాధికారతకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ గ్రామీణ అభివృద్ధి అంతా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న నిధులద్వారానే జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు.మున్సిపల్ కౌన్సిల్‌లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తేనే అవినీతికి చెక్ పెట్టవచ్చని,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వార్డుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో కేంద్ర నిధుల వాటా ఎంతగానో ఉంటుందని కేంద్రం నుండి వచ్చే డబ్బులతోనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు బిజెపి రాష్ట్రాలలో అభివృద్ధితోపాటు అవినీతి నీ అంతం చేస్తున్నారని భవిష్యత్తులో భారతదేశం ప్రపంచాగ్రా. గామి ఈ దేశం గా మారబోతుందన్నారుఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు,కార్యకర్తలు,ఆయా వార్డుల అభ్యర్థులు పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు.

# వేములవాడ వార్త

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

రుద్రంగి ప్రభాత వార్త:



జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో మహిళల రక్షణకు షి టీమ్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మహిళలు, యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యా యానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలని అన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫోటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా షీ టీం ఇంచార్జ్ ప్రమీల అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సమ్మి రెడ్డి, షీ టీం సభ్యులు వీరయ్య, శ్రీనివాస్, ప్రియాంక, శ్రీలత,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

కొండాపూర్ పెద్దమాలయంలో సీసీ కెమెరాల ప్రారంభం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



పల్లెల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలను నియంత్రించవచ్చని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలోని పెద్దమ్మ గుడిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎనిమిది సిసి కెమెరాలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు.నేరాల నియంత్రణకు, పరిశోధనకు సిసి కెమెరాల ఎంతో ఉపయోగపడతాయన్నారు. గుడిలో సిసి కెమెరాల ఏర్పాటుకి కృషి చేసిన ముదిరాజ్ సంఘం సభ్యులను అభినందించారు. ఈ విధంగా గ్రామాల్లోని కుల సంఘాలు, గ్రామ పెద్దలు ముందుకు వచ్చి, గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. ఆయన వెంట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.




# గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి

## -సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త:

ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అన్నారు. శనివారం చందనాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మంజుల శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్యంగా డ్రైనేజీలపై ఉన్న కట్టడాలను కూల్చివేయడం అలాగే నూతన గృహాలకు క్రమబద్ధీకరించడం , పారిశుద్ధం లోపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడడం, దోమల నివారణ, అలాగే మెరుగైన వీధిలైట్లు ఏర్పాటు చేయడం, గ్రామంలో అంతర్గత రోడ్లు వేయడం వంటి పలు



అభివృద్ధి పనులపై తీర్మానం చేయడం జరిగింది. ఉపసర్పంచ్ రజిత రామ్ చందర్, వార్డు సభ్యులు శ్రీ గిరి సౌందర్య, భోగే రాజు, కుమ్మరి స్వామి, దాసరి మమత ,రామగిరి వెంకటేష్, కాంగ్రెస్ మండల కన్వీనర్ పేరాల మహేష్, టూ టౌన్ ఎస్ఐ హైమదుల్లా, పంచాయతీ కార్యదర్శి సునీల్, ఏఈఓ మోనిక, జిపిఓ నరేందర్, శోభారాణి, ఏఎన్ఎం అనూష తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి ప్రవాహంపై జీఎం మధుసూదన్ క్షేత్రస్థాయి పరిశీలన

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నపూర్ భూ నిర్వాసితుల పునరావాస (ఆర్ అండ్ ఆర్) కాలనీలో శనివారం ఆర్జీ3 జనరల్ మేనేజర్ మధుసూదన్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మౌలిక వసతుల పరిస్థితిని నేరుగా పరిశీలించిన ఆయనకు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సమస్యను వివరించారు. సీటు క్వార్టర్ల నుంచి లద్నపూర్ (లక్ష్మీ నగర్ ప్లాట్స్) గుండా, నూతన లద్నపూర్ ప్లాట్స్ మీదుగా రత్నాపూర్ ప్రాథమిక పాఠశాల సమీపం నుంచి వాగులో కలిసే ప్రధాన కాలువను జీఎం మధుసూదన్ పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ కాకుండా, నిరవధికంగా ప్రవహించేలా కాలువ రూపకల్పన ఉందా అనే అంశాన్ని సవివరంగా పరిశీలించారు. అలాగే, ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్మించనున్న పాఠశాల భవనం పనుల పురోగతి, విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించే విధానం, భవనం చుట్టుపక్కల డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించారు. రత్నాపూర్ నుండి ఈ నూతన పాఠశాలకు చేరుకునే అప్రోచ్ రోడ్డు పరిస్థితినీ జీఎం దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ ప్రతిమ పీవీరావు అందుకు వీలు గల రహదారిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. వర్షకాలంలో రహదారిపై నీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు



సూచించారు. ఈ సందర్భంగా జీఎం మధుసూదన్ మాట్లాడుతూ, భూ నిర్వాసితుల కాలనీలో వర్షపు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. కాలువల వెడల్పు సరిపోని ప్రాంతాల్లో అవసరమైన మేరకు విస్తరించి, వరద నీరు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు పారేలా చర్యలు తీసుకోవాలని సివిల్ డీజీఎం రాజేంద్రప్రసాద్‌కు ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు పటిష్టంగా ఉండాలన్నదే సింగరేణి యాజమాన్య లక్ష్యమని జీఎం స్పష్టం చేశారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పటికీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అమలు చేయాలని అధికారులను

# వార్డు అభివృద్ధే నా ప్రథమ లక్ష్యం

## -అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తా

## -8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణ 8వ వార్డుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్ శనివారం తన పరిధిలోని వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. వార్డు ప్రజల భద్రతకు తాము అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. గెలిచిన వెంటనే ప్రతి ప్రధాన కూడలిలో హైటెక్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి మహిళలు, చిన్న పిల్లల భద్రతను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. నాణ్యమైన రోడ్ల నిర్మాణం, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థతో పాటు ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు చదువుకున్న యువకుడిగా వార్డు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యనే ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, తనను గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ముంగిటకే తెస్తానని ఆయన పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం చేతి గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కైరా అజయ్ గౌడ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువకులు మహిళలు కార్యకర్తలు. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభకు శ్రీరామ్ లైఫ్ ప్రోత్సాహం

## మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రవేశపెట్టిన 'మిషన్ 10వ తరగతి' కార్యక్రమం ఎంతో గొప్పదని ముత్తారం ఎస్సై రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిషన్ 10వ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని జడ్పీ. హెచ్. ఎస్ పాఠశాలలో సర్పంచ్ సుధాటి రవీందర్రావు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం గంగుల సతీష్, ఏజీఎం వెంకట్ రాజం మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ సంస్థ రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి విజేతలకు రూ. 5 లక్షలు, రూ. 3 లక్షలు, జిల్లా టాపర్లకు రూ. 2 లక్షలు, నియోజకవర్గ టాపర్లకు రూ. 1 లక్ష, ప్రతి మండల టాపర్‌కు రూ. 10 వేల చొప్పున బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివో కొట్టే భూమయ్య, ఎసఓ, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డికి నివాళులు అర్పించిన శ్రీను బాబు

మంథని ప్రభాతవార్త;



మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్‌రెడ్డి చిత్రపటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు నివాళుల ర్పించారు. శనివారం మంథని పట్టణం లోని రాంరెడ్డి కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాంరెడ్డి కుటుంబ సభ్యులు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి లను కలిసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బేగంపేటలో యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్‌ను గ్రామ సర్పంచ్ మంతెన చంటి ప్రారంభించారు. ఈ సర్వీస్ పాయింట్ ఇంచార్జి నరేడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సులభంగా అందించాలనే ఉద్దేశంతో ఈ సర్వీస్ పాయింట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా పెన్షన్ డబ్బులు తీసుకోవడం, రైతులు తమ ఖాతాల్లోని డబ్బులను ఉపసంహరించుకోవడం, అలాగే డబ్బులు జమ చేయడం వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. బేగంపేట గ్రామ ప్రజలందరూ ఈ సర్వీస్ పాయింట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామానికి బ్యాంక్ సేవలు దగ్గరగా రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గోపీ కృష్ణ, లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమోళి, ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, వార్డు సభ్యులు కొత్తూరు వాణి మోహన్, వివో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో క్రమశిక్షణ చర్యలు

## -బూడిద సమ్మయ్యను సస్పెన్షన్

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లె గ్రామానికి చెందిన బూడిద సమ్మయ్యను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్ శనివారం అధికారికంగా ప్రకటించారు. పార్టీ నియమావళి, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన కారణంగా ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని నాయకత్వం స్పష్టం చేసింది. బీఆర్ఎస్‌లో క్రమశిక్షణకు పెద్దపీట వేస్తూ, పార్టీ మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సిందేనని ఈ సస్పెన్షన్ మరోసారి స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. ఈ పరిణామం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పారుపల్లిలో తీరనున్న తాగునీటి కష్టాలు

## సర్పంచ్ చొరవ... నూతన పైపులైన్ ఏర్పాటు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ చొప్పరి సదానందం ఆధ్వర్యంలో నూతనంగా మరో వాటర్ లైన్ ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో తాగునీరు సరిగ్గా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ యుద్ధ ప్రాతిపదికన ఈ పనులను చేయించారు. శనివారం గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, ఉప సర్పంచ్ బోడ శ్యామల పాల్గొని నూతన లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కొత్త లైన్ ఏర్పాటుతో నీటి సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని నాగలక్ష్మి

## -ప్రజల ఆదరణతో గెలుపుపై ధీమా

**ధర్మపురి,ప్రభాతవార్త:**



ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వేముల నాగలక్ష్మి తన భర్త వేముల రాజేష్‌తో పాటు కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలతో కలిసి ప్రతి రోజు వార్డ్ లోని ప్రజలను కలుస్తూ, ప్రచారంలో దూసు కెళ్తున్నారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ, వార్డ్ ప్రజలకు పలు హామీలు ఇస్తున్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో 5 వ వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో,వార్డ్ ప్రజలు ఆమెకు మద్దతిస్తున్నట్లు తెలుస్తుంది. దాంతో నాగలక్ష్మి తన గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల్లో నాగలక్ష్మికి మంత్రి లక్ష్మణ్ కుమార్ సంపూర్ణ మద్దతు లభించడంతో అధికార పార్టీ అభ్యర్థిని కి ఓటు వేస్తే వార్డ్ అభివృద్ధి చెందుతుందని వార్డ్ కు చెందిన ప్రజలు చర్చించుకుంటున్నట్లు తెలు స్తుంది. అలాగే వార్డ్ లోని యువ కులలో చాలా మంది నాగ లక్ష్మి భర్త రాజేష్ కు స్నేహితులై ఉండడంతో, వారు స్వచ్ఛందంగా నాగలక్ష్మికి మద్దతుగా ప్రచారంలో పాల్గొంటు న్నారు. విద్యావంతురాలైన నాగలక్ష్మి ని గెలిపిస్తే వార్డు సమస్యలు తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించే అవకాశం ఉంటుందని సదరు వార్డుకు చెందిన ప్రజలు చర్చించుకుంటున్నట్లు సమాచారం.ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాగలక్ష్మి కోరుతున్నారు.

# ధర్మపురి వార్త

## మహిళా సాధికారిక బృందం అవగాహన సదస్సు

**బుగ్గారం ప్రభాతవార్త:**



జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు నిర్వహిస్తున్న బాల వివాహ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాలు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం బృందం వారు మాట్లాడుతూ,లింగ సమానత్వం లింగ వివక్షత , మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం 2013 మానసిక ఆరోగ్యం చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి, భేటీ బచావో భేటీ పడావో, ,ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత, అనే విషయాలు చెప్పడం జరిగింది, హక్కులు, చట్టాలు మహిళ హక్కులు , రక్షణ, ఎలా ఎదగాలి అని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలోసర్పంచ్ పంచిత ధర్మరాజు, ఉప సర్పంచ్ గజ్జెల విజయ్, పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మి ,వార్డు సభ్యులు, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, సఖి బృందం లావణ్య,అనురాచైల్డ్ లైన్ టీం రజితతదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర విద్యుత్ స్తంభం సమస్యపై వార్తకు స్పందన

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**





ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం సమస్యపై వార్తాపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పం దించిన స్థానిక ఉపసర్పంచ్ గురి జెల బుచ్చిరెడ్డి జెసిబిని తెప్పించి, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి ప్రమాద కరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం భాగాలను తొలగించారు.ఈ సందర్భంగా వాహన దారులు,ప్రయాణికులు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలి పారు. సమస్యను వెలుగులోకి తీసుకు వచ్చిన వార్త పత్రికకు, అలాగే తక్షణమే స్పందించిన స్థానిక ఉపసర్పంచ్ మరియు అధికారులకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురిజేల బుచ్చిరెడ్డి,విద్యుత్ ఏఈ రాకేష్ కుమార్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రమణ, లైన్మెన్ గంగారం విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకున్న ప్రముఖ పురాణ ప్రవచకులు

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ప్రముఖ పురాణ ప్రవచకులు వెంకట షణ్ముఖ శర్మ శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని ఆయనకు అందించారు. అలాగే ఆశీర్వచనం అందించిన అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ మంథని నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



సీఎం కప్ మంథని నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ శనివారం మంథని కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మంథని నియోజకవర్గంలోని 10 మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ క్రీడలను మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి, పెద్దపెల్లి జిల్లా క్రీడాధికారి సురేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.శనివారం జరిగిన బాలికల క్రీడోత్సవాలలో మంథని, ముత్తారం, కమాన్పూర్, రామగిరి, మంథని అర్బన్, మల్హర్ రావు, కాటారం, మహా ముత్తారం, పలిమెల, మాహదేవ్ పూర్ మండలాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం జరిగిన క్రీడా పోటీలలో కోకో విభాగంలో మొదటి బహుమతి కాటారం, రెండవ బహుమతి మంథని అర్బన్, కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి కాటారం, రెండవ బహుమతి మహదేవ్పూర్, వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి కాటారం రెండవ బహుమతి మహాముత్తారం టీమ్‌లు గెలుపొందాయి. మంథని నియోజకవర్గ క్రీడల ఇంచార్జ్ కొమురోజుశ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మాధురి,డాక్టర్ దుమ్మటి రవి, సమ్మయ్య, లతో పాటు నియోజకవర్గంలోని 35 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

## -మాజీ జెడ్పి చైర్మన్ దావసంత సురేష్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఎంతో అభివృద్ధి జరిగిందని మాజీ జెడ్పి చైర్మన్ దావసంత సురేష్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 17 34 35 47 మరియు 48 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఎం డి జవీద్ ఫహద్ ఆశ్ర రిజ్వాన్ ఎండి అబ్దుల్ ఆరిఫ్ మరియు అసిం సవన్ గార్ల తరఫున కార్నర్ మీటింగ్లో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ ఈ సందర్భంగా జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ....కెసిఆర్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట వేశారని, మైనారిటీలకు వంద శాతం సబ్సిడీలు, షాదీ ముబారక్ రంజాన్ తోప కమ్యూనిటీ హాల్ లాంటి అనేక సంక్షేమ



పథకాలు చేశరని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చిన రెండు సంవత్సరాల్లో మైనార్టీలకు ఒక సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదన్నారు. గతంలో కేసీఆర్ మసీదులకు కూడా నిధులు మంజూరు చేశారని అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు ఒకసారి ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి జగిత్యాల పట్టణంలో గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.

# అందుబాటులో ఉండి సేవ చేస్తా

## వార్డు అభివృద్ధికి సహకరించండి

## 8 వార్డు స్వతంత్ర అభ్యర్థి కొక్కుల రమేష్

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:** 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కొక్కుల రమేష్ శనివారం తన వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలుస్తూ వార్డు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన



మాట్లాడుతూ, తాను ఏ పార్టీకి కట్టుబడకుండా కేవలం ప్రజల మనిషిగా సేవ చేయాలనే ఉద్దేశంతో పోటీలో ఉన్నానని పేర్కొన్నారు.8వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు ,మంచినీటి సమస్యలు ఉన్నాయని, తనకు ఒక అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, తన ఆపిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రమేష్ అనుచరులు, స్థానిక యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# మామ కోడళ్ల మాయ మాటలు నమ్మవద్దు

■పెద్దపల్లి మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే ■ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎన్నికలు రాగానే మళ్లీ ప్రజలను మోసం చేయడానికి మామ కోడళ్లు మాయ మాటలతో వస్తున్నారని, వారి డ్రామాలను ప్రజలు నమ్మవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు హెచ్చరించారు. పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఎమ్మెల్యే ఉత్సాహం నింపారు. శనివారం పట్టణంలోని 2, 8, 9వ వార్డు అభ్యర్థులకు మద్దతుగా ఆయన ముమ్మర ప్రచారం నిర్వహించారు. వార్డుల్లోని ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన ఎమ్మెల్యే, అనంతరం వివిధ కూడళ్లలో నిర్వహించిన రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆరఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామని పేర్కొన్నారు. పెద్దపల్లికి ఎంతో కాలంగా కలగా ఉన్న ఆర్టీసీ బస్ డిపో, బైపాస్ రోడ్డు మంజూరు చేయించడమే కాకుండా, పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలను నిర్మిస్తున్నామని వివరించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులతో పాటు వాకర్స్ కోసం మైదానాలను అభివృద్ధి చేస్తున్నామని, అన్ని వాడలకు తాగునీటి సౌకర్యం



కల్పించామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేసి, కేవలం 9 రోజుల్లోనే రైతు భరోసా నిధులు జమ చేశామని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, ఇంత అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఓట్ల సమయంలో వచ్చే బీఆరఎస్, బీజేపీలను తరిమికొట్టాలని, ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ వార్డుల ఇంచార్జ్ లు, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# 24వ వార్డులో అన్నారం శ్రీనివాస్ గెలుపు ఖాయం

- అన్నారం శ్రీనివాస్‌కు మద్ధతుగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రచారం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ 24వ వార్డులో అన్నారం శ్రీనివాస్ గెలుపు ఖాయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అన్నారం శ్రీనివాస్ తరుపున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విస్తృత ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్ పర్యటనపై స్పందిస్తూ కెటిఆర్ వేములవాడకు వచ్చి కనీసం కారు దిగి ప్రజలను పలకరించలేకపోయారని, ప్రజల ఓట్లు కావాలి కానీ వారికి కరచలనం చేసే తీరిక లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో నిలిచిపోయిన బ్రిడ్జీ పనులను 12 కోట్ల నిధులతో తాము పూర్తి చేస్తున్నామని, కెటిఆర్ మీటింగ్ పెట్టిన ప్రతి చోటా కాంగ్రెస్ చేసిన అభివృద్ధే కనిపిస్తోందన్నారు. అలాగే రాజన్న ఆలయానికి 100 కోట్లు ఇస్తానని గత ప్రభుత్వం మోసం చేసిందని, అందుకే కెటిఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తీరును విమర్శిస్తూ, 12 ఏళ్లు అధికారంలో ఉండి ఆలయానికి పైసా తేని వారు ఇప్పుడు నిధుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. వేములవాడ మున్సిపాలిటీతోపాటు రాష్ట్రంలో మెజారిటీ పీఠాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీధర్ గెలుపే లక్ష్యం... 24 వార్డులో వికాస్ రావు ప్రచారం

- మహిళల సంక్షేమం, మోదీతోనే సాధ్యం

- పట్టుదల కలిగిన వ్యక్తిని గెలిపించండి: డాక్టర్ వికాస్

వేములవాడ, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న రాపల్లి శ్రీధర్ విజయమే లక్ష్యంగా శనివారం బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ఓటర్లను ఆత్మీయంగా పలకరించారు. ప్రచారంలో భాగంగా వికాస్ రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ మహిళల గౌరవం కోసం 'ఆపరేషన్ సింధూర్' వంటి కార్యక్రమాలతో అండగా నిలిచారని గుర్తు చేశారు. అదేవిధంగా 24వ వార్డు మహిళలందరూ 'ఆపరేషన్ శ్రీధర్' చేపట్టి, రాపల్లి శ్రీధర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు. శ్రీధర్‌కు ఒక్క అవకాశం



కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు ఉందని, గతంలో ఆయన చేసిన సేవలు, అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్న 13వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి రంజిత్

-ప్రజల ఆదరణతో గెలుపు పై ధీమా

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13 వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బండారి రంజిత్ కొన్ని రోజుల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతిరోజు వార్డ్ లోని గడప గడప కు ప్రచారం నిర్వహిస్తూ,, ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత సైతం రంజిత్ కు సంపూర్ణంగా మద్దతు ఇస్తూ, ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రంజిత్ తమ ప్రచారంలో ఎన్నికల్లో తనను గెలిపిస్తే వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో, వార్డ్ ప్రజలు తనకు మద్దతిస్తున్నట్లు తెలుస్తుంది. దాంతో ఆయన తన గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే వార్డ్ లోని ఓటర్లు చాలా మంది తనకు బంధువులు, స్నేహితులై ఉండడంతో వారు స్వచ్ఛందంగా రంజిత్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హయాంలో ధర్మపురి క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇట్టి విషయాన్ని వార్డ్ ప్రజలు గమనించాలని వార్డ్ ప్రజలకు ఆయన వివరిస్తు న్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తనపై నమ్మకముంచి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, తాను విజయం సాధించాక తన పై ఉంచిన ప్రజల నమ్మకానికి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇస్తున్నారు.

## 11వ వార్డులో ఓడ్నాల శ్రీనివాస్‌కు ప్రజల బ్రహ్మరథం

●ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతున్న కాంగ్రెస్

మంథని ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ కు వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాస్ కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు దీనితో ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారములో దూసుకుపోతున్నాడు. 11వార్డు ప్రధానంగా వ్యాపార కూడలి కావడంతో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ను గెలిపించుకుంటే నే వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని ఈ ప్రాంత ప్రజలు నమ్ముతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట నడుస్తూ ప్రచారంలో ముందున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారితో కుటుంబ సభ్యుడిగా ఉంటున్న శ్రీనివాస్ గెలుపు కోసం ఎవరికి వారే స్వచ్ఛందంగా ప్రచారాన్ని నిర్వహించటం విశేషం. మంథని సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పాటుపడుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితులుగా పేరు ఉన్న శ్రీనివాస్ ను గెలిపించుకుంటే వార్డు పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని భావిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం 11వ వార్డు పరిధిలోని గాంధీ చౌక్, మార్కెట్ ఏరియా, మసీదు వాడ, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఓడ్నాల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా మారింది. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 11వ వార్డును అత్యంత సుందరంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో 11వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలను సుందరంగా తీర్చి దిద్దడానికి ప్రణాళికలను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తనను గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో ఆయన వెంట వార్డు పరిధిలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఆర్ ఓ ప్లాంటు వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ ఉప సర్పంచ్ మినీ ఆర్ ఓ ప్లాంట్ ను అందించారు.పాఠశాలలోవిద్యార్థుల మంచి నీటి ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని స్వంత ఖర్చుతో బిగింపు చేయించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ వో శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బట్టు పద్మ,వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఆర్ ఓ ప్లాంటు వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ ఉప సర్పంచ్ మినీ ఆర్ ఓ ప్లాంట్ ను అందించారు.పాఠశాలలోవిద్యార్థుల మంచి నీటి ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని స్వంత ఖర్చుతో బిగింపు చేయించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ వో శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బట్టు పద్మ,వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎన్నికల పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్ గా కటకం మృత్యుంజయం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్ గా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం గారిని నియమిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రానికి చెందిన కటకం మృత్యుంజయం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టనున్నారు.

## సర్కారు పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని కేశన్నపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను నిర్మించినట్లు సర్పంచ్ పోతరాజు చంటి శనివారం తెలిపారు.విద్యార్థుల సౌఖర్యార్థం నూతనగా 2 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్ వాడి ఉపాధ్యాయురాలు, ఉన్నారు.



## యువజన సంఘాల అధ్యక్షులుగా కార్తీక్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



యువజన సంఘాల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రేగుల కార్తీక్ శనివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా మామిడి సంజీవ్,కోహెడ భాస్కర్, కునబోయిన బాలరాజు, ఉప్పల అమరేందర్, మామిడి రాజు, మామిడి రజినీకాంత్, చిట్టి ప్రదీప్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా మేకల ఐలయ్య,రేగుల శ్రీనివాస్,చేరాల వంశీ, తిప్పారపు రమేష్,దాసరి రాజు,ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రాల బాలకృష్ణ,కార్యదర్శులుగా యాస నిఖిల్, లింగంపెల్లి అజయ్, చేరాల రాహుల్, చింతకుంట మహేష్,కోశాధికారిగా దాసరి శివ,ప్రచార కార్యదర్శిగా లింగంపెల్లి రాజు,లీగల్ అడ్వైజర్ గా రాకం సుమన్ ఎన్నికయ్యారు.సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని కార్తీక్ పేర్కొన్నారు.

## పైపులు దొంగలించిన నలుగురు రిమాండ్

గంభీరావుపేట,ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం ముస్తఫ నగర్ గ్రామ శివారులోని బట్టల చెరువు కెనాల్ కు సంబంధించిన పైపుల దొంగతనంలో నలుగురిపై కేసు నమోదు చేసి శనివారము రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. 9వ ప్యాకేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా పనులు జరుగుతుండి, ఎమ్మార్ కెఆర్ కంపెనీకి చెందిన ఇనుప పైపులు గ్యాస్ కట్టర్ లతో కట్ చేసి, కట్ చేసిన ముక్కలను దొంగతనంగా మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన హమీద్ కు విక్రయిస్తుండగా స్థానిక పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ముస్తఫ నగర్ గ్రామ సర్పంచ్ భర్త బండ దేవయ్య, బాబు, షేక్ ఇంతియాజ్, హమీద్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. కట్ చేసిన పైపులతో నలుగురిని పట్టుకున్న కానిస్టేబుల్ శ్రీనాథ్, బాల శ్రీనివాస్, నరేందర్ లను ఎస్సై ఈ సందర్భంగా గారు అభినందించారు. పైపుల దొంగతనం కేసులో సర్పంచ్ భర్త పాల్గొని కేసు నమోదు కావడం గ్రామంలో చర్చనీయంగా మారింది.

## పద్మశాలీలకు సేవలందించిన దంపతులకు నివాళులర్పించిన పారిశ్రామికవేత్త విష్ణు.



. ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.

ఆత్మకూరు యం మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం కార్యదర్శిఎలగందుల శ్రీనివాస్ ఎలగందుల శ్రీను వాస్ దంపతు లు లక్ష్మి  దత్తాత్రిప్రథమ వార్షికోత్స వం సందర్భంగా పారిశ్రామికవేత్త తౌర్ర విష్ణు చిత్రపటానికి పూలమాలవాసి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి కుల ఆరాధ్య దైవ శివ భక్త మార్కండేయ చిత్రపటాన్ని శ్రీనివాస్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్ గర్దాసు లింగయ్య అధ్యక్షుడు నోముల యాదగిరి, రచ్చ జ్ఞానేశ్వర్ మల్లయ్య బోడ యాదగిరి నల్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## డబుల్ సిసి రోడ్డు పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్

ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 7 ప్రభాత వార్త.



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని హై స్కూల్ నుండి అంగడి బజారు వరకు జిల్లా కలెక్టర్ మైనింగ్ నిధుల నుండి మంజూరైన 2.35 లక్షలు (రెండుకోట్ల ముప్పై అయిదు లక్షలు) డబల్ సిసి రోడ్డు పనులను ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి  చందర్ గౌడ్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ మాజీ సర్పంచులు యాస లక్ష్మారెడ్డి, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, బీసు చందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కవిత,అఖిలపక్షం నాయకులు కోరే భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, బొబ్బిలి ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, గుండె గాని సత్తయ్య, బండారి సత్యనారాయణ, లోడి వెంకటయ్య, వార్డు మెంబర్లు గడ్డం సతీష్ గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, పైల్ల ప్రసన్న ప్రశాంత్,రాగటి మత్స్యగిరి,గట్టు విశాల్, కూరెళ్ళ అనిల్ వివిధ పార్టీల నాయకులు నోముల యాదగిరి,రంగ శ్రీను, లోడి మధు, కొమరాజుల శ్రీను,ఎలగందుల మల్లయ్య,బండారి సాయి, రాగటి శ్రీను కాంట్రాక్టర్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రవికుమార్ కు సన్ రైస్ ట్రస్ట్ ఆర్థిక సాయం

బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



మండలంలోని జియ పల్లి గ్రామానికి చెందిన ఎరుకల రవికుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. లారీ డ్రైవర్ గా పనిచేసే రవికుమార్ పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు కుదురుకుంటూ ఇల్లు గడవక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రవికుమార్ పరిస్థితిలను తెలుసుకున్న ఘట్కేసర్ మండలం ఎన్ఎఫ్ సి నగర్ కు చెందిన సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ శనివారం 20 వేల రూపాయల చెక్కు ను అందజేశారు. సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ గతంలో ఎంతోమంది కి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఆల్వ వీరారెడ్డి మాట్లాడుతూ సంస్థ ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాలను ఆదుకున్నదని, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి ట్రస్ట్ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లం రాజు సుందర రావు, మోపర్తి శ్రీకాంత్, ఆల్వ వీరారెడ్డి, తలబోయిన కృష్ణ, దేశ బోయిన ఐలయ్య, నాగిల్లి రామయ్య, దేవరకొండ హారిక, ద్రైతా మాధవి పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలుకు యాప్ బుకింగ్ తప్పనిసరి

అడ్డగూడూరు, ఫిబ్రవరి 07 ప్రభాత వార్త

:నేటి నుండి యూరియా కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా యూరియా యాప్లో ముందుగా బుకింగ్ చేసుకున్న తర్వాత మాత్రమే యూరియా బ్యాగులు పొందాలని శనివారం ఏవో పాండురంగ చారి తెలిపారు.యూరియా యాప్లో బుకింగ్ పూర్తయిన అనంతరం సంబంధిత ఎరువుల షాప్కు వెళ్లే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, బుకింగ్ ఐడిలను తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ ధృవీకరణ అనంతరమే యూరియా పంపిణీ జరుగుతుందని తెలిపారు.

## దాతల విరాళాలతో సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయం....

### -- ఏసిపి మాధవి

__వీణవంక, ప్రభాత వార్త:__

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో దాతల విరాళాలతో సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయమని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన నరహరి కోమల్ రెడ్డి, రాజిరెడ్డి, కొండల్ రెడ్డిల తండ్రి స్వర్గీయ వీరారెడ్డి స్మారకార్థం గ్రామంలో లక్ష రూపాయల విరాలలతో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుగా రాగా శనివారం ఏర్పాటు చేయగా దీనికి



ముఖ్య అతిథిగా ఏసిపి మాధవి, గ్రామ సర్పంచ్ బావు సంపత్, సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లతో హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశములో దాతలను ఏసిపి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిసి కెమెరాలు దొంగతనాలు, వివాదాలు, మహిళలపై వేధింపులు జరుగకుండా, జరిగిన తర్వాత నేరస్థులను గుర్తించేందుకు ఎంతో దోహద పడతాయన్నారు. డబ్బున్న వారందరికి దానం చేసే గుణం ఉండదని, అందులో కొందరికే అవకాశం దొరుకుతుందని అన్నారు. కానీ సిసి కెమెరాలకు విరాళం చాలా కాలం చరిత్రలో నిలుస్తుందని ఆమె అన్నారు. మండలములో ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చదువు నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలి.

__ధర్మపురి,ప్రభాతవార్త.__

విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని లీడ్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస ఆచార్య అన్నారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షా పే చర్చ అనే అంశంపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, పరీక్షల సమయంలో మానసిక స్థితిని ఎలా ఉంచుకోవాలో వివరించారు. పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదని, చదువుకున్న అంశాలను గుర్తుకు తెచ్చుకునే విషయంలో పలు మెళుకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె .లక్షి ్మ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి -

## కాంగ్రెస్ పాలనలో కేసులే తప్ప ఫలితం శూన్యం!!

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

__జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:__

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కేసులు వేయడమే పాలనగా కొనసాగుతోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు తీవ్రంగా విమర్శించారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 9, 10, 11, 16, 17, 18, 19, 20,29, 4, 5 వార్డులతో పాటు హుజురాబాద్ పట్టణంలోని 8, 9 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిచారు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. హుజురాబాద్-జమ్మికుంట ప్రాంత ప్రజలు ప్రత్యక్షంగా చూసినట్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సరఫరా, రహదారులు, మున్సిపల్ అభివృద్ధి, మౌలిక వసతులు మరియు పేదల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కంటి వెలుగు, కేసీఆర్ కిట్, వృద్ధులు-వితంతువులు-వికలాంగులకు పెన్షన్లు, కల్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు నిజమైన భరోసాగా నిలిచాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకాకుండా మిగిలిపోయాయని, ముఖ్యంగా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని, ప్రజల అభివృద్ధి కన్నా రాజకీయ లబ్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఆరోపించారు. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలకు బీఆర్ఎస్ పాలనలోనే శాశ్వత పరిష్కారాలు జరిగాయని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి కోట్లాది రూపాయలతో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించగలిగే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ గారి నాయకత్వంపై విశ్వాసం చాటాలని, రాష్ట్ర అభివృద్ధికి మరింత బలం అందించాలని ప్రజలను కోరారు. నిత్యం ప్రజల కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చెర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు గారు జమ్మికుంట పట్టణ ఎన్నిక ఇంచార్జ మాజీ శ్రీ చెర్మన్ సుదీర్ కుమార్ గారు హుజురాబాద్ పట్టణ ఎన్నికల ఇంచార్జ్ పణ్యాల భూపతి రెడ్డి గారు మరియు తీళిళీ పార్టీ అభ్యర్థులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు





## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం గుట్టలకు పట్టాలు ఇచ్చింది ఎవరు..

### గుట్టలు తవ్వుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు..

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

__జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:__

నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ వాసులతో కలిసి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి డంపింగ్ యార్డ్ సందర్శన..డంపింగ్ యార్డు పొగతో ఉక్కిబిక్కిరి అవుతున్నామని కాలనీవాసుల ఆవేదన చెందారు కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల మధ్య నుండి చెత్త వాహనాలు వెళ్తుండడంతో చెత్త పడుతోందని అవేదన వ్యక్తం చేశారు. చెత్త గుట్ట దగ్గర పోయకుండా దగ్గరగా ఎందుకు పోస్తున్నారు. పొగతో శ్వాస కోస వ్యాధులు వస్తున్నాయి..పిల్లలు నిద్ర పోవడం లేదు అన్నారు నాక్ విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతున్నార ఆయన పేర్కొన్నారు ఇళ్ల లో ఉన్న వారికి పొగతో ఊపిరి అడుతలేదు..రోగాలు వస్తున్నాయి అన్నారు ఇల్లు ఇచ్చినా.. చెత్త డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ, దుర్వాసనతో ఇళ్ల లో ఉండలేకపోతున్నాం అన్నారు మున్సిపల్ అధికారులు తమ శ్మశాన వాటిక ఉపయోగించుకోకుండా చేస్తున్నారు అని వాపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా కస్తూర్బా స్కూల్‌లో షటిల్ కోర్టు ఏర్పాటు

__గొల్లపల్లి, ప్రభాతవార్త :__

మండల కేంద్రానికి చెందిన ఆవుల వెంకటేష్ కుమారుడు అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలను క్రీడల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో బ్లేడ్ బండితో చదును చేసి షటిల్ కోర్టును ఏర్పాటు చేశారు. విద్యార్థినిలకు షటిల్ బ్యాట్లు మరియు కాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది అఖిలేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినిల క్రీడా అభివృద్ధికి దోహదపడే విధంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ పద్మ, శైలజ, జెలజ, జ్యోతిరాణి, ఫిజికల్ డైరెక్టర్ వనజ, ఆవుల వెంకటేష్, ఆవుల శేఖర్, ఎల్పుల సురేష్, ఎల్పుల రాము, మారం తిరుపతి, ఆవుల సాయి, కొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కరీంనగర్ మేయర్ హస్తం దే

### అల్లునూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి దుద్దిళ్ల ఘాటు విమర్శ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ డివిజన్లతోపాటు మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్లునూరు గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 4045 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయని, దీంతో బీఆర్ఎస్, బీజేపీల ఓటమి ఖాయమని తేలిపోవడంతో ఆ పార్టీలు ఉనికి కోసం తండ్లాడుతున్నాయన్నారు. సైద్ధాంతిక వైరుధ్యాలు కలిగిన ఆ రెండు పార్టీలు ఎన్నికల కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందేనని, ఈ పార్టీలను నమ్ముకుంటే నష్టపోవడం తప్పదన్నారు. బీఆర్ఎస్, బీజేపీల వల్ల అభివృద్ధి సాధ్యం కాదని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారురు. కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలుచేస్తున్నదని మంత్రి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కొత్తగా పేర్ల నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల కడుపులు నింపుతున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పావలా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు వడ్డీలేని రుణాలు అందజేసిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం విద్యావంతులైన యువతీయువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం పూర్తిగా వైఫల్యం చెందిందని శ్రీధర్ బాబు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు. ఇప్పటికే గ్రూపు1, గ్రూపు 2, గ్రూపు3, గ్రూపు4 పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. అలుగునూరు అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. గోపును గెలిపిస్తే అల్లునూరు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని, అల్లునూరు చౌరస్తాను మోడల్ చౌరస్తాగా తీర్చిదిద్దుతామన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఆయన కోరారు. మల్లారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి సంపూర్ణంగా సహకరిస్తానని, నిధుల మంజూరులో అల్లునూరుకు అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఉన్నోడికి, లేనోడికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించడం బీజేపీకి పరిపాటిగా మారిందని, ఓట్ల కోసం ఆ పార్టీ పడే పన్నాగాలను ప్రజలు గమనించాలన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన విమర్శించారు. ప్రజలకు సేవ చేయకుండా గత పాలకులు తెలంగాణ సంపదను పూర్తిగా దోచుకున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు గుణ పాఠం చెప్పాలని, అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులు వ్యవస్థలను నిర్వీర్యం చేశాయని, బలోపేతం చేయాల్సిన పాలకులు వాటిని బలహీనపర్చాయన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే పాత బకాయిలను మాఫీ చేయడమే కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తోందన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు సరికదా, కనీసం రేషన్ కార్డుల్లో అదనపు పేర్ల నమోదుకు అవకాశం కల్పించలేకపోయిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా పేర్ల నమోదుకు వీలుకల్పించిందన్నారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి ఎదిగిన గోపు మల్లారెడ్డికి గ్రామాభివృద్ధి, ప్రజా సేవ చేయాలనే తపన ఎక్కువన్నారు. పట్టుదలతో పనులు సాధించుకోవడంలో మల్లారెడ్డి దిట్ట అని, రాజకీయాలను ఏనాడూ ఆయన తన స్వప్రయోజనాలకు వాడుకోలేదని, మాటకు కట్టుబడి ఉండే మల్లారెడ్డిలాంటి నిస్వార్థపరులు రాజకీయ నేతల్లో అరుదుగా ఉంటారన్నారు. నేల తల్లిని మాత్రమే నమ్ముకున్న గోపు మల్లారెడ్డిని అల్లునూరు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్షి ్మనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, చిందం కిష్టయ్య, దాసం నాగేందర్, మారం కొమురయ్య, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్తి అరవింద్, సుధగోని లక్షి ్మనారాయణ, బత్తని శ్రీనివాస్ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, గసికంటి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, నాంపల్లి తిరుపతి, గొట్టె మధు, పొన్నాల సంపత్ తదితరులు పాల్గొన్నారు





# ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

### డెలివరీలపై అవగాహన కల్పించాలి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరిక రాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును




ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# తనిఖీలు నిర్వహించిన కమిషనర్ కరీంనగర్

*కార్పొరేషన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో బాగంగా శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో 11న జరిగబోయే పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిద్ధం చేసిన పోలింగ్ సామాగ్రిని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేసి పరిశీలించారు. డివిజన్ల వారిగా పోలింగ్ కోసం సిద్ధం చేసిన సామాగ్రిని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సామాగ్రి ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేసి, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంలు సిద్ధం చేస్తున్నామని, కౌంటింగ్ టేబుల్స్ తో సహా అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ లో అవగాహన సదస్సు

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త*

:విద్యార్థుల్లో దేశభక్తి పట్ల అవగాహన పెంపొందించడం అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ ప్రైమరీ పాఠశాల క్యాంపస్‌లో స్ఫూర్తిదాయకంగా ఏర్పాటు చేసిన ఎక్స్ ఫ్లోర్ ధీ ప్రైడ్ ఆఫ్ ఇండియా అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు దేశం పట్ల విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారి జ్ఞానం మరింత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి పాఠశాల పాఠ్య ప్రణాళికలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను మరింత సృజనాత్మకంగా రూపొందించి అమలుపరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి నేర్చుకున్న అంశాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి వాటిపై పట్టు సాధించాలన్నారు. సామాజిక అవగాహన కలిగి ఉండడం ద్వారా ఎన్నో అవకాశాలు లభించడమే కాకుండా, వివిధ పోటీ పరీక్షల్లో కూడా ఘన విజయం సాధించవచ్చని తెలిపారు. స్వాతంత్రాన్ని అందించిన నాయకుల చరిత్రను తెలుసుకోవడం ద్వారా వారి స్ఫూర్తిని పొందడమే కాకుండా, లక్ష ్య సాధనకు మరింత ప్రేరణ కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కనీస బాధ్యతగా వివిధ నాయకుల గురించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# దట్నూర్‌లో ఆయిల్ పామ్ తోటల పరిశీలన

## -ఏప్రిల్-మేలో తొలి దఫా కోతకు సిద్ధం

## -జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని దట్నూర్ గ్రామంలో వివిధ ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా దట్నూర్ గ్రామంలో 23 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న ఒరుగంటి రమణారావు, రాజశేఖర్ రావు తోటలను పరిశీలించారు.తోటల్లో వివిధ దశలలో ఉన్న ఆయిల్ పామ్ గెలలను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి వాటికి అనుసరించాల్సిన ఎరువుల యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఒక్కో ఆయిల్ పామ్ చెట్టుకు సగటున 10 నుంచి 12 గెలలు ఏర్పడినట్లు గమనించారు. తోటలోని గెలలు తొలి దఫాగా ఏప్రిల్-మే నెలల్లో పక్వానికి వచ్చి కోతకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు.అదేవిధంగా జగిత్యాల జిల్లాలో 2022-23 సంవత్సరాల్లో ఫిబ్రవరి-మార్చి నెలల్లో నాటిన ఆయిల్ పామ్ తోటల్లో సుమారు 90 శాతం వరకు ఏప్రిల్-మే నెలల్లో కోతకు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులు ఉద్యాన శాఖ సూచనలను సమర్థవంతంగా పాటించారని ప్రశంసించారు.కోతకు ఇంకా 2-3 నెలల సమయం ఉన్న నేపథ్యంలో రైతులు సంయమనం పాటిస్తూ, సూచించిన యాజమాన్య పద్ధతులను తప్పకుండా అనుసరించాలని కోరారు. గెలల కోతకు సంబంధించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గెలలను సరైన విధానంలో కోసే పద్ధతులపై ఉద్యాన శాఖ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఉద్యాన అధికారి శ్రీమతి అర్చన, హెచ్ఈఓలు వంశీ, అన్వేష్, ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ డీసీఓ వెంకటేష్, రాజేశ్వర్ రావు, సత్యనారాయణ రావు, రాంచందర్ రావు, ఆయిల్ పామ్ అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో అధిక ధరలకు యూరియా బస్తాల అమ్మకం

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఓ ఫర్టిలైజర్ యజమాని అధిక ధరలకు యూరియా బస్తాలను విక్రయిస్తుండగా రైతులు నిలదీశారు, మల్యాల గ్రామంలో లింగాల మల్లేశం అనే ఫర్టిలైజర్ యజమాని 350 రూపాయలకు యూరియా బస్తాను విక్రయిస్తుండగా లింగంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, రైతు పెగ్గర్ల రమేష్ రావు నిలదీశారు, రమేష్ రావు యాప్ లో యూరియా బస్తాలను బుక్ చేసుకోగా ఒక్కొక్క బస్తాకు 266 రూపాయలు చెల్లించాలని మెసేజ్ రాగా ఫర్టిలైజర్ యజమాని మల్లేశం మూడు బస్తాలకు గాను 1050 రూపాయలు తీసుకోవడంతో రైతు రమేష్ రావు నిలదీశారు, మల్యాల గ్రామంలో ఫర్టిలైజర్ యజమానులు తమకు నచ్చిన విధంగా రేట్లతో క్రిమిసంహారక మందులు, ఎరువుల బస్తాలు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న సంబంధిత డీలర్ల పై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మెగా పశువైద్య శిబిరాలు

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:**మండలంలోని పెగడపల్లి,కూనారం గ్రామలలో శనివారం ఏర్పాటు చేసిన మెగాపశువైద్య శిబిరాలు విజయవంతమయ్యాయి.తెలంగాణ ప్రభుత్వ పివి నరసింహారావు పశు వైద్య కళాశాల వారు నిర్వహించిన ఈ శిబిరానికి రైతులు తమ పశువుల కు వైద్య చికిత్సలు చేయించారు.పెగడపల్లిలో పశు వైద్య కళాశాల న్యూట్రిషన్ ప్రొఫెసర్ డాక్టర్ నళిని,(హైదరాబాద్) ఎన్ఎస్ ఎస్ అధికారి అమృత్ కుమార్,గ్రామ సర్పంచ్ ఆరెల్లి రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాసరెడ్డి,కూనరంలో డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ సర్జరీ ప్రొఫెసర్ ప్రవళిక,డా.జూనేద్ రహమాన్,గ్రామ సర్పంచ్ మంతెన రాజయ్య,ఉప సర్పంచ్ తిరుపతి లు వైద్య శిబిరాలను ప్రారంభించారు.విద్యార్థులు పశువులకు వైద్య చికిత్సలు అందించారు.343 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు 176దూడలకు నట్టల నివారణ మందులు 8 పశువులకు శస్త్ర చికిత్సలు చేశారు.ఈ శిబిరంలో వైద్య కళాశాల వైద్య అధ్యాపకులు సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ దినేష్,40 మంది వైద్య కళాశాల బృందం,శ్రీరాంపూర్ పశు వైద్యాధికారులు డాక్టర్ సురేష్ గౌడ్,డాక్టర్ సునీత,జెవిఓ లు అశోక్,బాబు పాషా,సురేష్, నక్కల శ్రీనివాస్,గోపాలమిత్ర వంశీ,సారయ్య,రవీందర్ పాడి రైతులు పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవంగా పట్టు వస్త్రాల సమర్పణ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, బద్ధి పోచమ్మ ఆలయంలో అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత 6 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆలయ సంప్రదాయాలను సేవా సమితి సభ్యులు కాపాడుతున్నారు. ఈ వేడుకలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఎల్.రమాదేవి పాల్గొని స్వామివా, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట ఏఈఓలు శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు ఎడ్ల శివ సాయి, పురాణ వంశీ మోహన్ శర్మ, అకౌంట్స్ విభాగానికి చెందిన హార్డ్వేర్ ఆగమరావు తదితరులున్నారు.

# బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర లో అన్న ప్రసాదం అందజేసిన భక్తులు..

16 సంవత్సరాలుగా నిర్విరమంగా

అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహణ.

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ బీర్పూర్ లక్ష్మీ ్ర నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రథోత్సవం ముందు రోజు రథోత్సవం రోజు వచ్చే భక్తులందరికీ గుట్టపైన అన్న ప్రసాదం అందజేశారు. 16 సంవత్సరాల ముందుగా అక్కినపల్లి రాజయ్య భాగ్యలక్షి ్ర దంపతులు స్వామివారికి అన్నదాన కార్యక్రమం ప్రారంభించి తర్వాత నుండి ప్రతి సంవత్సరం నిర్వీరమంగా కొనసాగిస్తున్నాట్టు తెలిపారు.అన్న ప్రసాద కార్యక్రమంలో కాలం గడుస్తున్న కొద్దీ ప్రతి సంవత్సరం ఇతర ప్రాంతాల కు చెందిన స్వామివారి భక్తులు బీర్పూర్ గ్రామానికి చెందిన ప్రజలు కూడా అన్న ప్రసాదానికి దాతలుగా ముందుకు వస్తున్నరాని ఈ సంవత్సరం కూడా స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమంలో దాతలు భాగస్వామ్యమయ్యారని తెలిపారు. ఇలా ప్రతి సంవత్సరం దాతల సహకారంతో తమ మొదలుపెట్టిన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్విరమంగా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. తమకు తోచినంతలో భగవంతునికి దర్శనముకు వచ్చే భక్తులకు సేవ చేసుకుంటున్నామని ఈ అవకాశం దేవుడు తమకు ప్రసాదించిన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమంలో 16 సంవత్సరాల ముందు భాగస్వామ్యం అయి నిర్వీరమంగా కొనసాగిస్తూ అన్న ప్రసాద దాతగా ఉంటున్న అక్కినపల్లి రాజయ్య భాగ్యలక్షి ్ర దంపతులను అభినందిస్తూ నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని , ఆలయ అధికారులు, కమిటీసభ్యులు స్వామి వారి భక్తులు ధన్యవాదములు తెలిపినట్టు తెలిపారు.

# రాజకీయాలకు దారి చూపిన జెండా

## ఇప్పుడు వాహనదారులకు దారి చూపుతోంది

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఎంతోమందికి రాజకీయంగా దారి చూపి నాయకులను తీర్చిదిద్దిన తెలుగుదేశం పార్టీ జెండా ఇప్పుడు వాహనదారులకు సైతం దారి చూపిస్తోంది. మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా గద్దెపై ఇతర గ్రామాలకు వెళ్లేందుకు దారి సూచించే సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.వెంగళాపూర్ గ్రామం నుంచి రాపల్లి, నందిపల్లి, మల్లన్నపేట, గుట్రాజ్ పల్లె గ్రామాలకు వెళ్లేందుకు సరైన సూచిక బోర్డు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన గ్రామస్థులు ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ జెండా గద్దెపై దారి చూపే సూచిక బోర్డును ఏర్పాటు చేసి ప్రజలకు మార్గదర్శనం చేశారు.ఈ చర్యతో వాహనదారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తూ,"తెలుగుదేశం జెండా గద్దె ప్రజలకు అన్ని విధాలా దారి చూపుతోంది" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. సూచిక బోర్డును ఏర్పాటు చేసిన వెంగళాపూర్ గ్రామస్థులకు వాహనదారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేత

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న ఫోన్లను శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితులకు రామగిరి ఎస్సై టి. శ్రీనివాస్ అందజేశారు. సెంటినరి కాలనీ కి చెందిన గట్ల సంపత్ రెడ్డి బేగంపేట గ్రామానికి చెందిన గాజుల శైలజ, మరియు మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన ఈసంపల్లి సురేష్ యొక్క మిస్సయిన ముగ్గురి ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వారికి అందజేశారు.ఎవరైనా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న ఎడల సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేసినచో వారి యొక్క ఫోన్లను ట్రే చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి అందించినందుకు ఎస్సై శ్రీనివాస్ కు మరియు సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



# మూడవ రోజుకి చేరిన వెంకటేశ్వర స్వామి సైకత శిల్పం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ప్రారంభమైన సైకత శ్రీనివాసుని విగ్రహ ప్రతిష్ట, జరిగింది. శనివారంతో మూడో రోజుకు చేరింది. ఇంతటి మహి మాన్వితమైన సైకత శ్రీనివాసుని దర్శించడానికి జనాలు, భక్తులు తండుపతండాలుగా వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. ఈనెల ఐదవ తేదీన శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక గారి చే ప్రారంభమైన ఈ సైకత కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని, ఎంతోసేపు ఈ పవిత్రమైన క్షణాలను ఆస్వాదిస్తున్నారు. వచ్చేనెల మార్చి 5 వరకు ఈ దర్శనాలు ఉంటాయని, స్వామిని కనులారా చూస్తుంటే స్వామి వద్ద నుండి కదల బుద్ధి కావడం లేదని, చాలామంది అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వేముల ఉమారాణి,కొండ్ర రమాదేవి, మాట్లాడుతూ ఈ సంకల్పం వల్ల బ్రాహ్మి ముహూర్తంలో నిద్ర లేవడం మాకు అలవాటైందని, ఈ నెల రోజులపాటు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోనే ఆధ్యాత్మిక, సౌర బాలు వెదజల్లుతున్న భగవంతుని సన్నిధిలో గడపడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సైకత వెంకటేశ్వర స్వామిని దర్శించు కున్న సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ సైకత శిల్పాల గురించి వినడమే కానీ ప్రత్యక్షంగా చూడడం నా జీవితంలో ఇదే మొదటిసారి అని, తెలంగాణలోనే ఇది మొదటి సైకత శిల్పమని ,శిల్పి బాలాజీ వరప్రసాద్ నైపుణ్యతను అభినందించారు. మన ఇంటి వద్ద ఉండే ఆన్లైన్లో యోగా ధ్యానం నేర్పడానికి గురువులు ముఖ్యంగా ఊటూరి చంద్రశేఖర్ యోగా గురూజి ఎనిమిది పదుల వయసులో ఆన్లైన్లో ఎంతోమందికి యోగ ధ్యానం సత్యసాయి ఉచిత నిత్య యోగ సత్సంగం ద్వారా ప్రతిరోజు ఎందరికో, ఎందరెందరికో ఉచితంగా యోగ క్లాసులు నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నారన్నారు.సైకత శివలింగాన్ని ప్రతిష్టించి శివకేశవలను ఏకకాలంలో దర్శించుకునే భాగ్యాన్ని వేముల ఉమారాణి కొండ్ర రమాదేవి గారు కల్పించనున్నట్లు తెలిపారు.

# ఆర్జీ3 జీఎంను సన్మానించిన రత్నాపూర్ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్ ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈయన శనివారం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మురికి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయడానికి ఫీల్డ్ విజిట్ చేయగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# పౌష్టిక ఆహారంతోనే పిల్లలు ఆరోగ్యం

## -సర్పంచ్ దివ్య సుధాకర్

రామగిరి ప్రభాతవార్త:



అంగన్వాడి సెంటర్‌లలో అందిస్తున్న పౌష్టికారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని నాగ పెల్లి గ్రామ సర్పం చ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. శని వారం రామగిరి మం డలం నాగ పల్లి గ్రామంలో నీ అంగ న్వాడి 1,2,3, సెంటర్ లలోని పిల్లలకు సర్పంచ్ దివ్య అక్షరా భ్యాసంతో పాటు అన్నప్రసన, చేయించారు. అనంతరంకోడిగుడ్లు, బాలామృతం, పంపిణీ చేశారు. చిన్నపి ల్లలకు అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న పౌష్టిక ఆరాన్ని చిన్నపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి గాను జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విదేశీ విద్యపై ఈనెల 9న బీసీ స్టడీ సర్కిల్‌లో అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే విద్యార్థుల కోసం కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఈనెల 9వ తేదీ సోమవారం రోజున ఐ.ఇ.ఎల్.టీ.ఎస్ ఉచిత శిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంగ్ల భాషా నైపుణ్యాలను అంచనా వేసే ఈ పరీక్షపై మరియు విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఉండే అవకాశాలపై విద్యార్థులకు నిపుణులు అవగాహన కల్పిస్తారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆసక్తి ఉన్నవారు తమ విద్యార్హత పత్రాలతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు మరియు ఫోటోలతో నేరుగా కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 04024071178 లేదా 08782268686 నంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ పనులు ప్రారంభించిన సర్పంచ్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా తారకరామకాలనీలో గతంలో విద్యుత్ సమస్యలు ఉండి విద్యుత్ అంతరాయం ఉండేదని ఈ సమస్యను గుర్తించి విద్యుత్ అంతరాయం లేకుండా ఉండే విధంగా శనివారం ప్రజా బాట కార్యక్రమంలో ఎక్స్‌ప్రెస్ లైన్ కలుపుతూ తారకరామ కాలనీ లో పనులను గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్,ఏఈ నాయక్ లైన్ మెన్ రాజనర్సయ్య వార్డ్ సభ్యులు రాపెల్లి రాజయ్య,గొర్ల శ్రీనివాస్ తోపాటు,దాసరి కోటి,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విద్యార్థులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం వంటి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం రంగంపల్లిలో ప్రాథమిక ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదివింది అర్థం చేసుకునేలా బోధన ఉండాలని, ఒకటిన్నర నెలలో జరిగే తుది పరీక్షల నాటికి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షి ంచాలని, టి.ఎల్.ఎమ్ పరికరాలను వినియోగించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్, ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం వంటి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం రంగంపల్లిలో ప్రాథమిక ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదివింది అర్థం చేసుకునేలా బోధన ఉండాలని, ఒకటిన్నర నెలలో జరిగే తుది పరీక్షల నాటికి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షించాలని, టి.ఎల్.ఎమ్ పరికరాలను వినియోగించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్ పర్యటన

సమస్యల పరిష్కారానికి హామీ

రామగిరి, ప్రభాతవార్త: రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు ఆర్జీ3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచన మేరకు పాత, కొత్త ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పర్యటించిన జీఎం, ప్రధానంగా వరద నీరు బయటకు వెళ్లే ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా కాలనీ నుండి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల వరకు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే భూసేకరణ పూర్తయిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, సివిల్ డీజీఎం బి.రాజేంద్రప్రసాద్, ఎస్టేట్ మేనేజర్ కనవేన ఐలయ్య, సర్వే డీజీఎం జనార్ధన్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి శబరుద్దీన్, సివిల్ ఈ.ఈ శ్రీనివాస్, ఏఈ గట్టు సాయికిరణ్ పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు పబ్బా మొగిలి, గెల్లు కృష్ణ, సూత్రం శ్రీధర్, బైరంగుల యాదగిరి, మటన్ రాజు తదితరులు పాల్గొని కాలనీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని జీఎంకు విన్నవించారు.

## పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని గూడెం, గుంపుల గ్రామాలలో పశు వైద్య శిబిరాన్ని ఆయా గ్రామాల సర్పంచులు చిట్ల రాములు, ఊరకొండ సమ్మక్క ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ జాతీయ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా గ్రామంలో పశువులకు చూడి పరీక్షలు చేసి అలాగే దూడలకు నట్టల నివారణ మందులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం పశు వైద్యాధికారి మల్లేశం మాట్లాడుతూ పాడి గేదెలు ఉన్న రైతులు అందరూ వాటికి చికిత్సలు చేయించి నట్టల నివారణ మందులు ఉచితంగా పొందాలని ఈ క్యాంపును పాడి గేద రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పశు వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం గోపాలమిత్రుడు కొండ్ర ఓదెలు అధికారులు స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలి

ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల అర్బన్ మండల హస్నాబాద్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరూర్ క్యాంప్ లో 5 కోట్ల తో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం లో ఉందన్నారు.ఉచిత బస్సు సన్న బియ్యం 200 యూనిట్ల కరెంటు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రేషన్ కార్డులు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు అర్బన్ మండలం లో పైలెట్ ప్రాజెక్ట్ కింద హస్నాబాద్ ను ఎంపిక చేసి ఇండ్ల ను మంజూరు చేయటం జరిగిందన్నారుహైదరాబాద్ లో కమిషనర్ పంచాయతీ రాజ్ సృజనను కలిసి మహిళాసంఘాల డిజైన్ మార్ట్ గోదాం నిర్మాణం చేపట్టాలి అని కోరడం జరిగిందన్నారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా అదే మోడల్ తో మంజూరు అయ్యాయి అని,గోదాం లను ఖాళీ సమయాల్లో శుభ కార్యక్రమాలకు ఉపయోగపడతాయి అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా మహిళా సంఘాల భవనాలు నిర్మాణాలు చేపట్టాలి అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం కానుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి సి సి ప్రధాన కార్యదర్శి సాభిర్ ,సర్పంచ్ దమ్మ రాజవ్వ మల్లారెడ్డి,ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎమ్మార్వో రామ్మోహన్ ఎం పి డి ఓ విజయ లక్ష్మి క్ర.మిలింద్, వాసవి,మాజీ ఛైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు,జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగారెడ్డి,కార్యదర్శి ప్రమోద్,మహిళ సంఘం సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామ మండల నాయకులు సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి పెద్దపల్లి కాకతీయ టెక్నో విద్యార్థిని ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:




కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో పెద్దపల్లి కాకతీయ టెక్నో పాఠశాల విద్యార్థిని వి. మనోజ్ఞ విశేష ప్రతిభ కనబరిచింది. 9వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని వ్యాసరచన విభాగంలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని, తదుపరి జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి, కిమ్స్ కళాశాల చైర్మన్ రవీందర్ రావు విద్యార్థినికి బహుమతిని అందజేసి అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన మనోజ్ఞను పాఠశాల కరస్పాండెంట్ వెలిశోజు శ్రీధర్, ప్రిన్సిపల్ జార్జి రెడ్డి, ఇన్చార్జ్ స్వాతి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని ప్రతిభకు సహకరించిన ఉపాధ్యాయులు స్వప్న, మమత, వినోద్‌లను వారు అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు.

## కౌన్సిలర్ బరి నుండి తప్పుకుంటున్నాను

బిఆర్ఎస్ నాయకులకే కాంగ్రెస్ పార్టీ బీ ఫాంలు

గుంటి ఇందిర జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బిఆర్ఎస్ నాయకులకే కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ లో రావడంతో స్వతంత్ర అభ్యర్థి నుండి తప్పుకుంటున్నానని స్వతంత్ర అభ్యర్థి గుంటి ఇంద్ర జగదీశ్వర్ పేర్కొన్నారు . జగిత్యాల పట్టణం లోని ఓ స్వతంత్ర అభ్యర్థి ఫంక్షన్ హాల్ లో శనివారం. 28వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి.గుంటి ఇందిర, జగదీశ్వర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుంటి జగదీశ్వర్ మాట్లాడుతూ పట్టణం లో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో 28 వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసాను బీ ఫామ్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి గ నిన్నటి వరకు పోటీలో ఉన్నాను,కాని ఈరోజు పీసీసీ అధ్యక్షులు,మహేష్ గౌడ్, జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు పోటీ నుండి విరామించుకుంటున్నట్లు గుంటి ఇందిర,జగదీశ్వర్ తెలిపారు.ఇందిర. భర్త గుంటి జగదీశ్వర్ మాట్లాడుతు సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా పార్టీ కి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగ పార్టీ ఆదేశాల మేరకు తప్పుకుంటున నని, పార్టీ లో నేను వివిధ హోదాలో పనిచేసాను, అంతే కాకుండా 2004 లో అసెంబ్లీ ఎన్నికల్లో జీవన్ రెడ్డి. పొన్నం ప్రభాకర్. దుదిల్లా శ్రీధర్ బాబు గెలుపు కొరకు పనిచెసానని పార్టీ అధికారం లో కి వచ్చాక జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగ అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని జగదీశ్వర్ తెలిపారు. చైర్మన్ పదవి బి సి మహిళ కు కేటాయించగ పార్టీ గెలవడం తో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి చైర్మన్ పదవి వస్తుందని నమ్మకం తో ఉండగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కుట్ర పన్ని, నాభార్యచైర్మన్ పదవి పోటీలో ఉండ కూడదని బీ ఫాం రాకుండా చేసాడని ఆవేదన వ్యక్తం చేసాడు.బి ఆర్ ఎస్ లో ఓటమి చెంది కాంగ్రెస్ కండువా కప్పుకోని వ్యక్తి కి అవకాశం ఇచ్చి నానోట్లో మట్టి కొట్టారని వాపోయారు. నిన్న కూడ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ లోనే ఉన్న అని చెప్పడాని, ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలతో కార్యకర్తల కష్టం తో చైర్మన్ పదవిని తన వర్గానికి సంపాదించుకొని అయనతో పాటు తిరిగి బి ఆర్ ఎస్ లోకి తీసుకుపోవడానికి కుట్ర పన్నారని ఇందులో భాగంగానే బి ఫాం లు తీసుకున్నాడని, తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఎండి సలీం జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్ జిల్లా లీగల్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సరిత తదితరులు పాల్గొన్నారు